ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 15, మే 2023 16 పేజీలు




# దేవుడితో ఆటలా..!



- -భక్తుల మనోభావాలతో చలగాటాలు
- -హనుమాన్ భక్తులతో కాషాయమయంగా మారిన భద్రాద్రి
- -భక్తులకు ఏర్పాట్లలో విఫలమైన రామాలయ సిబ్బంది
- -కార్యనిర్వహణాధికారికి అగ్నిపరీక్షగా మారిన సిబ్బంది వైఖరి
- -పాలనలో పారదర్శకతను జీర్ణించుకోలేకపోతున్న గుత్తేదారులు, అవినీతి అధికారులు
- -సమస్యలపై స్వారీ చేస్తున్న ఈవో ఎల్.రమాదేవి

భద్రాచలం, ప్రభాతవార్త : భారతదేశంలో దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో కొంతమంది అవినీతి అధికారులు, మాజీ గుత్తేదారులు తమ వ్యక్తిగత స్వార్ధంతో ఒక సమర్ధవంతమైన అధికారిణిని, అసమర్ధమైన వారిగా చూపించడం కోసం సాక్షాత్తూ శ్రీసీతారామచంద్రస్వామి వారితోనే ఆటలాడుతున్న వైనం ఆదివారం చోటుచేసుకుంది. గతంలో అనేక అవినీతి ఆరోప ణలతోను, కొంతమంది సిబ్బంది, గుత్తేదారుల కబంద హస్తాల నడుమ నలిగిపోతూ 2లో..


9లో..

## ఘనంగా హనుమాన్ జయంతి

### నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ


2లో..

## పినపాక నియోజకవర్గం.. అభివృద్ధికి కేరాఫ్

-సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో 23 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా






# దేవుడితో ఆటలా..!

(మొదటి పేజీ తరువాయి..)

అసమర్ధ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తూ ఉండేది. అనేక పర్యాయాలు అవినీతి, కుంభకోణాలు, అసమర్ధత పాలన వంటి విషయాలపై "ప్రభాత వార్త" కథనాలతో వెలుగులోకి తీసుకురావడం జరిగింది. ఎట్టకేలకు రామాలయంలో జరుగుతున్న వివాదాలు, సమస్యలు, అవినీతి ఆరోపణలపై దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ కమిటీని నియమించి ఇక్కడ జరుగుతున్న విషయాలపై సమగ్ర సమాచారం సేకరించి ఒక సమర్ధవంతురాలైన, అపారమైన పాలన అనుభవం కలిగిన, వేములవాడ వంటి ప్రముఖ దేవస్థానాలలో అవినీతి అధికారులు, గుత్తేదారుల మెడలు వంచి నీతివంతమైన పాలన అందించిన మహిళా అధికారిణి భద్రాచలం దేవస్థానంకు కార్యనిర్వహణాధికారిగా నియమించడం జరిగింది. ఇట్టి అధికార బాధ్యతలు చేపట్టిన అతికొద్ది సమయంలోనే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి శోభకృత్ నామ సంవత్సర వసంత పక్ష ప్రయుక్త నవాహ్నిక తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలలో భాగమైన శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం, పుష్కర మహాపట్టాభిషేకం వంటి మహత్తర కార్యక్రమాలను ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానంలోని పాలన పరమైన విషయాలపై దృష్టి కేంద్రీకరించి సిబ్బందిని బాధ్యతాయుతమైన శాఖల పరంగా నియమిస్తూ ప్రక్షాళన ప్రారంభించారు. ఇటువంటి ప్రక్షాళనను జీర్ణించుకోలేని కొంతమంది అధికారులు స్థానికంగా పాతుకుపోయి స్థానబలంతో కార్యనిర్వహణాధికారిని ఒత్తిళ్ళకు లోను చేస్తూ పనిచేయడం ప్రారంభించారు. దీనికి తోడు సంవత్సరాల తరబడి దేవస్థానంలో పాతుకుపోయిన ఒక గుత్తేదారుడు "దేవుడికే శఠగోపం" పెడుతూ అధికార పార్టీ పెద్దలు బంధువునని, నేను చెప్పిందే శాసనం అని దేవస్థానానికి చెల్లించాల్సిన లక్షలాది రూపాయలు చెల్లించకుండా యద్దేశ్చగా తనదైన శైలిలో కాంట్రాక్టర్ సమయం ముగిసినా కొనసాగుతూనే ఉన్నాడు. అటువంటి గుత్తేదారుడు ఆగడాలపై కన్నెర్ర చేసిన కార్యనిర్వహణాధికారి పూర్తి విచారణ జరిపి చర్యలు చేపట్టారు. దేవస్థానం నుండి బయటకు పంపడంతో తట్టుకోలేని గుత్తేదారుడికి సంవత్సరాల తరబడి పాతుకుపోయిన అవినీతి అధికారులు తోడు కావడంతో అగ్గికి ఆద్యం పోసినట్లు అయ్యింది. వీరు ఇరువురు కలిసి కార్యనిర్వహణాధికారిణి ఏ విధంగా విఫలం చేద్దామా .. అని ఎత్తులకు కుఎత్తులు పన్నుతూ మరో పక్క రాజధానిలో కార్యనిర్వహణాధికారి బదిలీ కొరకు విశ్వప్రయత్నాలు ప్రారంభించినట్లు బహిరంగంగానే ప్రచారం చేసుకుంటున్నారు.

**-హనుమాన్ భక్తులతో కాషాయమయంగా మారిన భద్రాద్రి**

పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధిలో ఉన్నటువంటి అనుబంధ దేవస్థానాలన్నింటికి ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుంది. అటువంటి పుణ్యక్షేత్రంలో ఉన్నటువంటి శ్రీఆంజనేయస్వామి వారి మహాజయంతి సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు, హనుమద్‌మాలధారులు దీక్ష మాల విరమణ కొరకు విచ్చేశారు. ఈ సందర్భంగా భక్తులు పట్టణంలో బ్రిడ్జి సమీపంలో బస్టాండ్ సమీపంలో, తాతగుడి సెంటర్‌లో,రామాలయ సన్నిధిలో మొదలగు ప్రదేశాలలో వేంచేసి ఉన్న హనుమాన్ దేవాలయాల్లో దీక్ష విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్వచ్ఛంద సేవా సంఘాలు, వర్తక సంఘాలు భక్తులకు అన్నదానం, మజ్జిగ, మంచినీటి, ప్రసాదాల ప్యాకెట్లు వితరణ చేపట్టి మానవత్వాన్ని చాటుకున్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ముక్కోటి, కళ్యాణం సమయాల్లో వచ్చినట్లుగానే హనుమాన్ మహాజయంతి సందర్భంగా కూడా వేలాదిమంది భక్తులు భద్రాచలం విచ్చేయడం ఆనవాయితీగా జరుగుతుంది. ఇటువంటి మహత్తరం కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని దేవస్థానం నందు భక్తుల కొరకు ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉండగా ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టకుండా భక్తుల మనోభావాలతో చెలగాటం ఆడుతున్నారని హిందూ ధార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత హనుమాన్ మహాజయంతి వేడుకల సందర్భంగా విచ్చేయు భక్తుల సమాచారం గురించి పూర్తి స్థాయిలో కార్యనిర్వహణాధికారికి సిబ్బంది సమాచారం ఇవ్వడంలో విఫలమా ... లేక వ్యూహాత్మకంగానే సమర్ధవంతమైన అధికారిని అసమర్ధ అధికారిగా ముద్ర వేయాలనే ఆలోచనలో భాగమా అని భక్తులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఇటువంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో స్వామి వారిని దర్శించుకోవడంలో భక్తులు ఎదుర్కొన్న ఇబ్బందులు, అసౌకర్యాలు వలన ఆలయ ప్రతిష్ఠతకు భంగం వాటిల్లుతుంది. ప్రధానంగా స్వామివారి ప్రసాదం కొరకు భక్తులు వేలాది సంఖ్యలో క్యూలైన్‌లలో బారులు తీరి నిరీక్షించిన తీరు వర్ణనాతీతం. అనేకమంది భక్తులు ఆగ్రహావేశాలతో దేవస్థాన సిబ్బంది నిర్వాకాన్ని బహిరంగంగానే దూషిస్తూ స్వామి వారి ప్రసాదంకు దూరం చేశారని నిరుత్సాహంతో వెను తిరిగిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.



**భక్తులకు ప్రసాదాల అందించడంలో విఫలం వెనుక రహస్యాలెన్నో?**

పవిత్ర పుణ్యక్షేత్రంలో భక్తులకు స్వామి వారి దర్శనం ఎంత ప్రాధాన్యత ఉంటుందో .. అంతే ప్రాధాన్యత స్వామి వారి ప్రసాదాలు స్వీకరించడంలోను ఉంటుంది. అటువంటి ప్రసాదాలను భక్తులకు దూరం చేయడంలో ఒక మాజీ గుత్తేదారుడు కుట్ర దాగి ఉన్నట్లు ధార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. గుత్తేదారుడి టెండర్ వ్యవధి పూర్తి అయిన పిదప మరొక్క సారి టెండర్ ప్రక్రియ దేవస్థానం అధికారులు చేపట్టాల్సి ఉంది. అటువంటి టెండర్ ప్రక్రియను చేపట్టకుండా అనేక సంవత్సరాలుగా గుత్తేదారుడు అడ్డుకుంటూ వచ్చాడు. సమర్ధవంతమైన అధికారి బాధ్యతలు చేపట్టిన అనంతరం గుత్తేదారుడిని సమయం పూర్తి కావడం, లక్షలాది రూపాయలు దేవస్థానానికి బాకీ పడి ఉండడం గమనించి తక్షణమే దేవస్థానం ఖాళీ చేసి వెళ్ళాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఇది జీర్ణించుకోలేని అధికార పార్టీ అండదండలు ఉన్న గుత్తేదారుడు తనతో పాటు లడ్డూ తయారీల ప్రక్రియలో పాల్గొని తాత్కాలిక ఉద్యోగులందరిని ఒక్కసారిగా విధుల నుండి బయటకు తీసుకెళ్ళినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. దీనితో సాక్షాత్తు శ్రీసీతారామచంద్రస్వామివారి భక్తులకు ప్రసాదాలు అందించకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ పారదర్శకత పాలన అందిస్తున్న కార్యనిర్వహణాధికారిణి బధానం చేయడమే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇతనికి తోడుగా దేవస్థానంలో రారాజులుగా, తమ మాటే వేదంగా వెలుగొందిన కొంతమంది ప్రక్షాళనను ఓర్వలేని అధికారులు తోడై దేవుడితోనే ఆటలాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగు తున్నా ప్రక్షాళననే ధ్యేయంగా సమర్ధవంతమైన సేవలు భక్తులకు అందిం చడమే ధ్యేయంగా భావించిన కార్యనిర్వహణాధికారి రమాదేవి అందు బాటులో ఉన్న కింది స్థాయి సిబ్బంది, కొంతమంది పూజారులతో స్వామి వారి ప్రసాదాలు తయారీ చేపించి భక్తులకు అందించడం జరుగుతుంది. ఈ ప్రక్రియలో అంతగా అనుభవం లేని సిబ్బంది త్వరిత గతిన ప్రసాద లడ్డూలు అందించలేకపోతున్నారు. దీనిని అలుసుగా తీసుకున్న కార్యనిర్వహణాధికారిణి వ్యతిరేకించే సిబ్బంది, గుత్తేదారులు ఒక ప్రణాళిక ప్రకారం దుష్ప్రచారాలు, ప్రారంభించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-సమస్యలపై స్వారీ చేస్తున్న ఈవో ఎల్.రమాదేవి**

పూర్తిగా పాలన గాడి తప్పి, అవినీతి ఆరోపణలలో కూరుకుపోయి, దేవుడి సొమ్ముకే పంగనామాలు పెట్టే సిబ్బందితోను, దేవస్థానంకు సంబంధించి ప్రతి టెండర్ ప్రక్రియను శాసించే గుత్తేదారుల వ్యవస్థతోను, దేవుడి ఆస్తులు అన్యాక్రాంతం సమయంలోను, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యల సుడిగుండంగా మారిన దేవస్థానం నందు బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహణాధికారి రమాదేవికి సమస్యల సుడిగుండం స్వాగతం పలికింది. ఇటువంటి సమస్యలను ఆచితూచి అడుగులు వేస్తూ ప్రక్షాళన మొదలుపెట్టి సమస్యలపై స్వారీ చేస్తూ ముందుకు అడుగులు వేస్తూ సమర్ధవంతమైన పాలన భక్తులకు అందించాలని ఆమె పడుతున్న శ్రమకు, కార్యనిర్వహణ దీక్షకు అండదండలుగా నిలబడాల్సిన సిబ్బందే అనేక పర్యాయాలు తప్పుడు సమాచారాలు, సలహాలు, సూచనలు ఇస్తున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నవి. ఇది చాలదన్నట్లు ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్న పాలన, దేవస్థానం ఆస్తులను కాపాడుకుంటూ దేవుడి సొమ్ముకు కాపలాగా ఉంటూ పనిచేస్తున్న సమర్ధవంతమైన అధికారిణిని బదిలీ చేయించడం కొరకు సీఎం పేషీయోలోనే ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటువంటి అధికారి కొంతకాలం పాటు దేవస్థానం ఈవోగా విధులు నిర్వహిస్తే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు కోరుతున్నారు. గతంలో ఆజాద్ అనే కార్యనిర్వహణాధికారి చేపట్టిన పాలన పరమైన విధి విధానాలను నేటికి భక్తులు, భద్రాది ప్రజలు కొనియాడుతూ ఉంటారు. ఎట్టకేలకు చాలా సుదీర్ఘ కాలం తరువాత అటువంటి అధికారి మరలా దేవస్థానం బాధ్యతలు చేపట్టినందుకు భక్తులు, హిందూ ధార్మిక సంఘాలు హర్షాతిరేఖాలను వ్యక్తం చేస్తున్నాయి. కాకపోతే భక్తులకు మరింత త్వరిత గతిన ప్రసాదాలు, దర్శనం కల్పించడంలో మెరుగైన సేవలకు ప్రయత్నం చేసి భక్తుల మన్ననలు పొందాలని ప్రజాసంఘాలు కోరుకుంటున్నాయి.

# భద్రాద్రిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**-పంచామృతాలతో అభిషేకం,**
**తమలపాకులతో సహస్రనామార్చన**
**-వివిధ ప్రదేశాలలో గల హనుమద్ దేవాలయాలకు పోటెత్తిన భక్తజనం**
**-భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించిన స్వచ్ఛంద సేవా సంఘాలు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**

ఆబాల గోపాలానికి అన్ని కుల మతాలకు నచ్చే దేవుడు, స్వార్ధం అనేది లేకుండా తాను మెచ్చిన నచ్చిన దైవం శ్రీరామచంద్రునికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆంజనేయస్వామికి నమ్మిన వారి పట్ల విశ్వాసం ఉండాలని యుగయుగాలకు ఉపదేశించిన శ్రీ భగవాన్ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు భద్రాచలంలోని వివిధ ప్రదేశాలలో గల



హనుమాన్ ఆలయాలలో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. పంచ ద్రవ్యాలతో పండ్ల రసాలతోను, కొబ్బరి నీళ్ళతోను, అభిషేకాలు నిర్వహించి తమలపాకులతో సహస్రనామార్చన పూజా కార్యక్రమాలు వేద పండితులు నిర్వహించారు. హనుమాన్ భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆవరణంలోను, బ్రిడ్జి సెంటర్‌లోను, తాతగుడి సెంటర్‌లోను, ఐటిడిఏ రోడ్డులో గల వెంకటేశ్వర కాలనీలోను, ఐటిడిఏ సమీపంలోను, అహోబిలమఠం సమీపంలోను, మోహన్‌రావు ఆసుపత్రి సమీపంలో గల వివిధ ఆంజనేయస్వామి వారి దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ పూజా కార్యక్రమాలలో తరించారు. భక్తులకు వివిధ స్వచ్ఛంద సేవా సంఘాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కాలినడకన వస్తున్న శ్రీఆంజనేయ స్వామి వారి మాలధారులకు మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్లు, ప్రసాదాలు ప్యాకెట్లు పంపిణీ చేశారు. భద్రాచలంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక గల శ్రీ శివానంద ఆశ్రమంలో ఉదయం శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృతాలు, పళ్ళ రసాలతో అభిషేకం చేసిన అనంతరం తమలపాకుల అర్చన చేశారు. తదుపరి 42 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా సభ్యులకు సన్మానం

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**

మాతృ దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సభ్యులు మహాలక్ష్మి, మతి వరలక్ష్మి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వీశం వసంతరావు, రోటరీ నాయకులు బ్రహ్మారెడ్డి, రాజారెడ్డి, వీరయ్య, రఫీ, నాగేశ్వరరావు, మధు, యూసఫ్, సాగర్, అజీమ్,శంకర్‌రెడ్డి, పాపా, బాలాజీ, రామకృష్ణ, రాజశేఖర్, హరి ప్రసన్న పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

**ఇల్లెందు రూరల్, మే 14 - ప్రభాతవార్త:**



మండలంలోని మసివాగు పంచాయతీ తండాలోని నూతన వధూవరులను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆశీర్వదించారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను గురించి తెలుసుకున్నారు. రోడ్లు, వీది లైట్ల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మసివాగు సర్పంచ్ ముక్తి కృష్ణ ప్రమోద్, ఎంపీటీసీ, స్థానికులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం, పాల్వంచలో గడల పర్యటన

**కొత్తగూడెం, మే 14 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం, పాల్వంచ మండలం, పట్టణాల్లో హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు. హనుమాన్ జయంతి సందర్భంగా బసవతారక కాలనీ హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. కొత్తగూడెం సింగరేణి హెడ్డాఫీస్ సాయిబాబా గుడిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తులకు అల్పాహారాన్ని ప్రారంభించారు. అన్నదానం చేశారు. ఇటీవల కరెంట్ షాక్‌తో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న సింగభూ పాలెం ప్రవీణ్ని పరామర్శి ంచారు. హెచ్ఎం టీవీ రిపోర్టర్ కృష్ణంరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తగూడెం, సుజాతనగర్ పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మాతృదినోత్సవం



**వైరా, మే14,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో ఆదివారం వివాహ వార్షికోత్సవం నిర్వహించారు. బలయన్ అబ్బూరి రమేష్ ఎల్ఐసి ఏజెంట్, శ్రీదేవి దంపతుల(కూతుర్లు హర్షిత, ప్రణతి) పెళ్లిరోజు పురస్కరించుకొని మాతృదినోత్సవం సందర్భంగా అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువు, దైవం మొదటిస్థానం అని, అమ్మ, పిల్లలకు గురువు అని, అమ్మ ప్రేమ అనంతమని, అమ్మ ప్రేమ మార్కెట్‌లో దొరకనిది అని, అమ్మ రుణం వేయి జన్మలు ఎత్తిన రుణం తీర్చుకోలేనిది అని, అమ్మ లేకపోతే ఈ సృష్టి లేదు అని, తల్లి ప్రేమ పిల్లలపై చనిపోయేంత వరకు కూడా ప్రేమ చూపిస్తుందని ఆ భగవంతుడ్ని కూడా కన్నది అమ్మ అని కొనియాడారు. ఆదివారం 11 మంది మహిళ మూర్తులు నూకల రోశమ్మ, కర్నాటి కోటేశ్వరమ్మ, ఎడవల్లి కుసుమ, మిట్టపల్లి జయలక్ష్మి, సింగు నాగమణి, రాయపూడి రాజేశ్వరి, బండారు సత్యవతి, పూర్ణకంటి వజ్రమ్మ, మడక లక్ష్మి, ఎండు సరోజమ్మ, మహిళా మూర్తులను వైరా సాయినగర్ శ్రీసాయిబాబా కళ్యాణ మందిరం నందు పండ్లు పంచి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు చాలా సంతోషించారు. ఈ సంతోషం వెలకట్టలేనిదని అనాననరు. ఈ కార్యక్రమంలో లయన్స్ రీజినల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్, నూకల వాసు, వజినేపల్లి చక్రవరినత, రాయపూడి నారాయణరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, పూర్ణకంటి దాసు, నూకల అన్నపూర్ణ, కన్యదారి హనుమాయమ్మ, చింతోజు సీత, గూడూరు కృష్ణమూర్తిసింగ్, నాగేశ్వరరావు, యోగా గురువు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో కాంగ్రెస్ విజయోత్సవ సంబురాలు

## తెలంగాణలో కూడా రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే





**కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సంబురాలు అంబరాన్ని అంటాయి. కర్ణాటకలో అధికార బీజేపీని మట్టి కరిపించి హస్తం పార్టీ ఒంటిచేత్తో ఘన విజయంను సాధించడంతో ఆనందోత్సాహంతో విజయోత్సవ సంబురాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, యువజనులు, అనుబంధ సంఘాల బాధ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ళగూడెం ప్రధాన సెంటర్‌లో ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, పంచాయితీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకటనర్సయ్య సారథ్యంలో టపాసులను పేల్చి సందడి చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండల పార్టీ ఆధ్వర్యంలో పాత లింగాల, కొత్త లింగాల నుండి మండల కేంద్రమైన కామేపల్లి వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు రాంరెడ్డి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, అప్పన పిచ్చయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శి ముక్తి సాంబశివరావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, యువజన నాయకులు మాలోత్ బావుసింగ్, ఆలోత్ మోహన్, మాలోతు ప్రేమ్‌కుమార్, ఆలోత్ శివ, లావుడ్యా వినోద్, గండు సాగర్, భూక్యా లాలునాయక్, కొర్ర రాములు, బండి నర్సింహారావు, అజ్మీర శివ పాల్గొన్నారు.

# ధాన్యం వేగవంతం చేయాలి...రైతులకు ఇబ్బందులు కలుగవద్దు



**దేవరకొండ,14మే,ప్రభాతవార్త:** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు వేగవంతంగా, పారదర్శకంగా చేపట్టి ఈ నెల 31వరకు పూర్తి చేయాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సంబందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మిల్లర్లు, లారీల కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో సుదీర్ఘంగా

ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రతి మిల్లుకు 150శాతం ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. మిల్లర్లనుంచి ట్రక్ షీట్‌వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ఇంప్రూవ్ కాకపోతే సంబందితులు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు క్షేత్ర స్థాయిలో ఏమైన ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కారం చూపేందుకు వీలుగా అధికారులు తరచుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు చేసేమిల్లులకు తహసీల్దార్‌లను ఇన్చార్జిలుగా నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన రైతలనుండి ధాన్యం కోతలు విధించకండా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు , నింబంధనల ప్రకారమే క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. లారీల సంఖను పెంచి వేగవంతంగా ఎగుమతి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్‌లపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ సమావేశంలో జెసి చంద్రశేఖర్, ఆర్డీవో ప్రతాప్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్‌లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, తూం నాగార్జునరెడ్డి, ముక్కమల్ల బాలయ్య, వెలుగురి వల్లపురెడ్డి, తహసీల్దార్‌లు, పిఎసిఎస్ సిఓలు, మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్‌లు , తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## యువకుడ్ని పట్టుకున్న పోలీసు బృందం



**ఖమ్మం (రూరల్), మే 14, ప్రభాతవార్త :** ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 1:30గంటలకు ఇంట్లో నుండి బయటకు వెళ్ళి ఆదివారం ముదిగొండలో దొరికిన గూడూరు మహేష్ (17) ఇంటర్ సెంకడ్ ఇయర్ చదువుతున్నారు. ఇంటర్‌లో ఒక సబ్జెక్ట్ పెల్ అవడం వల్ల అమ్మ మందలించడంతో ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోయాడు. రూరల్ ఎస్ఐ ఎన్ వెంకటకృష్ణ, కానిస్టేబుల్ లింగయ్యలు మహేష్‌ను తక్కువ సమయంలో దొరకపట్టారు.

## విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో వరిపొలం దగ్ధం

**ములుగు, మే 14, ప్రభాతవార్త :** ములుగు మండలం అబ్బాపురం గ్రామంలో మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సాంబ శివ రెడ్డి అనే రైతు వరిపొలం దగ్ధమైంది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ సంఘటన స్థలానికి చేరుకొని కాలిపోయిన పంట పొలాన్ని పరిశీలించి రైతుకు ధైర్యాన్ని అందించారు. అక్కడి నుండే మండల వ్యవసాయాధికారి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామితో ఫోన్‌లో మాట్లాడి పంట నష్టాన్ని అంచనా వేసి, పంట నష్టం కింద తక్షణం పరిహారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జి కోగిల మహేష్, ములుగు మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడు రాజా హుస్సేన్, రైతులు సమ్మిరెడ్డి, నారాయణ రెడ్డి, రమణా రెడ్డి, గూడెపు కర్నాకర్ రెడ్డి, శ్రీ శైలం తదితరులు పాల్గొన్నారు.

## బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి



**నేరేడుచర్లటౌన్ మే 14 ప్రభాతవార్త** రెజర్లపై (కుస్తీ) లైంగికదాడులకు పాల్పడుతున్న ఎంపి బ్రిజ్ భూషణ్‌చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బోడల్‌దిన్న గ్రామంలో బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌ను అరెస్ట్ చేయాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ నిందితులపై చర్యలు తీసుకోవాలని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నాలుగు నెలల క్రితం కొన్ని వారాల పాటు దీక్ష చేపట్టిన సమస్యను ఇంత వరకు పరిష్కరించలేదనా న్నరు. మహిళ రెజర్లను(కుస్తీ) పట్టించుకోని కేంద్రప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. వారి కోరికలను మన్నించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య నాయకులు సంధ్య, పిచ్చమ్మ, త్రిష, సహానిరెడ్డి, పావని, లక్ష్మి, రమణ, మారెమ్మ తదితరులు ఉనా న్నరు.

## ఘనంగా హనుమాన్ జయంతి- ఆలయాలలో కిక్కిరిసిన భక్తులు

**నేరేడుచర్లటౌన్ మే 14 ప్రభాతవార్త** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పలు ఆలయాలలో భక్తులతో కిక్కిరిసి పోయాయి. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం, పాత నేరేడుచర్లలోని అతిపురాతనమైన ఆంజనేయస్వామి ఆలయంలోపూజారులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, ఓంకార్‌శర్మ, లక్ష్మినరసింహాచార్యులు, సంతుఅయ్యగారులు ఆంజనేయ స్వా మి విగ్రహానికి సింధూరం పూసి తమలపాలకులతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీలు నిరంతరం పర్యవేక్షించారు.




# మణుగూరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**-లక్ష తమలపాకులతో సహస్రనామార్చన,108 లీటర్ల పాలతో అభిషేకం**

మణుగూరు రూరల్,మే 14 (ప్రభాతవార్త): మణుగూరు మండల కేంద్రంలోని పివీ కాలనీ క్రాస్ రోడ్ వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ రేగాకాంతారావు,మణుగూరు డీఎస్పి



రాఘవేంద్రరావు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు,ఆంజనేయ మాలదారులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం గణపతి పూజ, లక్ష తమలపాకులతో సహస్రనామార్చన, మహా నివేదన,హారతి,శాంతి హోమం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు,మాలదారులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సుమారు 2వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షులు మట్టా నర్సిరెడ్డి,సెక్రటరీ నాని, సత్యనారాయణ ,భక్తులు వల్లభనేని రమణ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్అండ్ వనిత వైభవ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

మణుగూరు రూరల్,మే 14 (ప్రభాతవార్త):



హనుమాన్ జయంతి పురష్కరించుకొని మణుగూరు వాసవిక్లబ్ అండ్ వనిత వైభవ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రేగాకాంతారావు దోసపాటి నాగేశ్వరరావులు పాల్గొని భక్తులకు మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్అండ్ వనిత వైభవ్ చేస్తున్న సేవా, సామాజిక కార్యక్రమాలను ప్రభుత్వ విప్ రేగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి రమేష్‌బాబు, ఉమ, డిస్టిక్ కెసిజిఎఫ్ ఇంచార్జ్ బండారు నరసింహారావు,నగరత్న,స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

మణుగూరు రూరల్,మే 14 (ప్రభాతవార్త):



మణుగూరు మండలం అరుణోదయ విద్యాలయంలో 2022-23 పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆదివారం తెలంగాణ ప్రభుత్వ విప్, రేగా కాంతారావు ఘనంగా సన్మానించారు. సాయి సంజన 10జి10.సుజిత్ 9.8జి10. కావ్య చౌదరి 9.7జి10 సాదించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి, మెమొంటోలు అందజేసి శాలువలతో సన్మానించారు. విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని,తల్లిదండ్రుల,గురువులకు పేరు తెవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పోశం నర్సింహారావు, అరుణోదయ విద్యాలయం యాజమాన్యం,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి వాటర్‌కూలర్ వితరణ

అశ్వాపురం,మే14,(ప్రభాతవార్త).

మండలపరిధిలోని చింతిర్యాల గ్రామంలోవున్న దక్షిణకాశీ అష్టభైరవ నవగ్రహ స్వయంభూ చంద్రశిలా శనీశ్వర దేవాలయ కమిటి సభ్యులకు ఆదివారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు దంపతులు వాటర్‌కూలర్ అందజేశారు.ఈ సందర్భంగా దోసపాటి మాట్లాడుతూ వేసవి తాపాన్ని దృష్టిలో వుంచుకొని ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వాటర్‌కూలర్ బహూకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేపాక కవిత,భారజల కర్మాగార ఉద్యోగి జీవన్ రావు,దోసపాటి చింటూ,శ్రీను,పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేట్,ప్రైవేటు స్కూల్లలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్**

కరకగూడెం,(ప్రభాతవార్త):



రాజ్యాంగంలో పొందు పరచిన చట్టాన్ని ఉల్లంఘించిన కార్పోరేట్ సంస్థలపై వట్టింపు లేకుంటే జరగబోయే ప్రమాదానికి ప్రభుత్వం మే కారణం నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ అన్నారు.ఆదివారం కరకగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..భారత దేశ స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగంలో పొందు పరచబడిన చట్టాలలో విద్యను హక్కుగా గుర్తించే చట్టం ఉంది.దానిలో భాగంగా 86వ రాజ్యాంగ సవరణ చట్టం ఆర్టికల్ 21 ఏకి అనుబంధంగా విద్యాహక్కు చట్టమనకు భారత రాజ్యాంగం కల్పించింది.జీవో నెంబర్ 1 అమలు చేసి పేద మధ్య తరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.ఈ చట్టం ద్వారా పేద పిల్లందరికీ ఉచితంగా ప్రథమిక విద్య నేర్చుకునే అవకాశం మన భారత రాజ్యాంగం కల్పించిందని,కాని కొందరు విద్యను వ్యాపారంగా చేసుకొని ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థలు నిబందనలను తుంగలో తొక్కి వ్యాపారానికి పాల్పడుతున్నారని ఆయన అన్నారు.కార్పోరేట్,ప్రైవేటన స్కూల్లలో ఫీజుల దోపిడీని అరికట్టలని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగు శ్రీనివాస్,దుర్గం ప్రసాద్,జిమ్మిడి రాహుల్,సందీప్,సురేందర్ తధితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

అశ్వాపురం,మే14,(ప్రభాతవార్త).



మండల పరిధిలోని చింతిర్యాల గ్రామం పవిత్ర గోదావరినది ఒడ్డునవున్న దక్షిణ కాశీ క్షేత్రం స్వయంభూ కాశీ విశ్వేశ్వరుడు, ఆంజనేయ స్వామి ఒకే పానమతంలో వెలసిన పురాతన దేవాల యంలో, సీతారామ పురంలోని ఆంజనేయస్వామి ఆలయంలో, నెల్లిపాకబంజరలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. చింతిర్యాలలో అమ్మ నాగ నారాయణిచే సీతారామచంద్రస్వామి కళ్యాణం,2వ కోటి హనుమాన్ చాలీసా పారాయణం సంపూర్ణమైన సందర్భంగా మహాయాగం, ఆంజనేయ స్వామికి ఆకుపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పానకం, వడపప్పు అనంతరం కాశీ అన్నపూర్ణేశ్వరి సన్నిధిలో, సీతారామపురంలో, నెల్లిపాకబంజరలో హనుమాన్ భక్తులకు మహా అన్నదానం ఏర్పాటుచేశారు. హనుమాన్ జయంతి ఉత్సవాలలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

## పాలవాగు ఆదివాసీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ డిమాండ్**

అశ్వాపురం,మే14,(ప్రభాతవార్త.




మండలపరిధిలోని వెంకటాపురం పంచాయతీ సమీపంలోని పాలవాగువద్ద గత 30సంవత్సరాలుగా నివాసంవుంటున్న ఆదివాసీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ మండల ఆర్గనైజర్ కాంపాటి జీవన్,ప్రగతిశీల యువజనసంఘం నాయకులు తాటి నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వారు గ్రామాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి సరియైన రోడ్డు, విద్యుత్, మౌలిక వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారని,మూడు కిలోమీటర్లు రహదారిలేక వర్షాకాలం వారుపడే ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు.గర్భిణీలను మంచంపై తీసుకొని రావాల్సిన పరిస్థితి వుందన్నారు.సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పాలవాగు ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

## పుట్ట మధు ఆధ్వర్యంలో బిపి మండల్ పోస్టర్ ఆవిష్కరణ

కాటారం, మే 14, (ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, యంపిటీసీ తోట జనార్దన్, బిఆర్ఎస్ కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్‌ల సమక్షంలో ఒబిసి రిజర్వేషన్ పితామహుడు బిందేశ్వర ప్రసాద్ మండల్ విగ్రహావిష్కరణ మంథనిలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. రేపు మంథనిలో పుట్ట లింగమ్మ చిరిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నాయకులు దబ్బెట రాజేష్, నరివెద్ది శ్రీనివాస్, చీమల వంశీ, ఊర వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం

## తెలంగాణ మంత్రి సత్యవతి రాథోడ్

**భూపాలపల్లి, మే14, ప్రభాతవార్త**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించటమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో సీఎస్ ఆర్ ప్రాజెక్టు కింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి సహకారంతో కోటితో అభివృద్ధి పనులు చేపట్టగా మరో ఏడు కోట్లతో పనులను, పట్టణంలో 66 లక్షలతో నిర్మించిన సఖి వన్ స్టాప్ సెంటర్‌ను, 25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను మంత్రి, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడేడ్ల లాగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకు తోడుగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావటంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. గతంలో 200 పెన్షన్ కోసం 65 ఏళ్లు నిండాలనే నిభందన ఉండేదని, తెలంగాణ రాష్ట్రంలో నేడు 2 వేల పెన్షన్ అందించటం జరుగుతుందన్నారు. మహిళలు బిందెలు పట్టుకొని నీళ్ల కోసం వెళ్లే వారని నేడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వన్ స్టాప్ సెంటర్ ఇప్పటికే 33 కేంద్రాలు సేవలను అందిస్తున్నాయని, హింసకు గురైన మహిళలు, బాలికలకు, సఖీ పథకం ద్వారా న్యాయ, వైద్య సహాయం అందించటం జరుగుతుందని వెల్లడించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు గతంలో కోటి రూపాయల వ్యయంతో పాఠశాలల్లో డిజిటల్ క్లాసు రూంలను ఏర్పాటు చేయగా, ప్రస్తుత సంవత్సరం మరో ఏడు కోట్లతో సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకం కింద 19 గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్నారని, సిఎస్ఆర్ కింద భూపలపల్లి జిల్లాలో పలు కార్యక్రమాలు చేపడుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఇకపై పిల్లలకు, మహిళలకు, బాలింతలకు సన్న బియ్యం సరఫరా చేయటం జరుగుతుందని, ఆరోగ్య లక్ష్మి పథకం కింద కేసిఆర్ న్యూట్రిషన్ పథకంను అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్, పదవ తరగతి ఫలితాల్లో ప్రవేట్ సంస్థలకు దీటుగా ప్రవేట్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, జిల్లాలో 49 ఉన్నత ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో 5వ స్థానంలో నిలిచిందని అన్నారు. వచ్చే విధ్యా సంవత్సరం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్కార్ బడులలో పిల్లలకు అల్పాహారం అందించటం జరుగుతుందని అన్నారు. కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపైకి దర్యాప్తు సంస్థలను ఉసిగోల్పి, మతోన్మాదంను రెచ్చగోట్టుతున్నాయని, ఇట్టి దుర్మార్గపు పనులకు కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు నిదర్శనమని అన్నారు. బీజేపీ, కాంగ్రేస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, వైస్ చైర్మ పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గోన్నారు.





# కేయూ సోషియాలజీ విభాగ పరిశోధకురాలు మునిగడప కవితకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే14 ప్రభాతవార్త :**



కేయూ సోషియాలజీ విభాగ పరిశోధకురాలు మునిగడప కవితకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కవిత ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్స్ ఆఫ్ ది తెలంగాణ గవర్నమెంట్ ఫర్ ది షెడ్యూల్డ్ ట్రైబ్స్-ఎ స్టడీ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు, వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. ఎల్కతుర్తి గ్రామం, హన్మకొండ జిల్లాకు చెందిన డాక్టర్ మునిగడప కవితను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# కేయూ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకుడు గందెక్రాంతికుమార్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే14 ప్రభాతవార్త :**



కేయూ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకుడు గందెక్రాంతికుమార్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ గందె క్రాంతికుమార్ జెనెటిక్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ బ్రింజాల్ విత్ బిజ ఎన్‌పీఆర్ 1 జెని ఫర్ ఫంగల్ రెసిస్టెన్స్ అనే అంశంపై విభాగ సహ ఆచార్యులు డాక్టర్ పెద్దబోయిన వెంకటయ్య పర్యవేక్షణలో పూర్తిచేశారు. వెంకటపూర్ గ్రామం ములుగు జిల్లాకు చెందిన డాక్టర్ గందె క్రాంతికుమార్‌ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# భూగర్భ జలాల పెంపుకు అధికారులు కృషిచేయాలి

## పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష నిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

భూగర్భ జలాల పెంపుకు సంబంధిత అధికారులు కృషిచేయాలని, అలాగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నిర్వహణకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ క్యాంపు కార్యాలయంలో కేంద్ర జలశక్తి అభియాన్ సభ్యుల పర్యటన, పాలిటెక్నిక్ పరీక్షల నిర్వహణలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెలలో కేంద్ర జలశక్తి మిషన్ సభ్యులు పర్యటిస్తున్నందున జిల్లాలో భూగర్భ జలాల పెంపుపై చేపట్టిన చర్యల గురించి వారికి వివరించాలని తెలిపారు. వాటర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు, చెక్‌డ్యాంలు, కుంటలు, చెరువు పనుల మరమ్మతుల వివరాలు వ్యవసాయ శాఖ అటవీశాఖ, హార్టికల్చర్, ఇరిగేషన్, భూగర్భ జలశాఖ, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జలవనరుల సంరక్షణ భూగర్భ జలాల పెంపు ఆవశ్యకతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు ఎలా అమలు, అందుతున్న సౌకర్యాలపై వారికి తెలియచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష నిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు..:

ఈనెల 17వ తేదీ (బుధవారం) ఉదయం 11గంటల నుంచి ఒకటిన్నర గంటల వరకు నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. ప్రతీ సెంటర్‌కు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని, జిల్లా వ్యాప్తంగా 1698మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు ప్రభుత్వ సూచనల మేరకు అన్నిచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవో మన్సూరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, పాలిసెట్ కోఆర్డినేటర్ నర్సయ్యా, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఉద్యాన వన శాఖ అధికారిణి కెఆర్.లత, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోరమీసాల స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 14:**

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర కోర మీసాల స్వామిని హన్మకొండ జిల్లా సివిల్ సిటిజన్ జడ్జి శాంతి ఆదివారం సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ అభివృద్ధి కమిటి ఛైర్యన్ మాడిశెట్టి కుమారస్వామి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారికి ప్రత్యేక పూజలు అభిశేకాలు నిర్వహించి ధేవస్థానం తరుపున శేష వస్త్రాలతో జడ్జికుటుంబ సభ్యులకు అర్చకులు సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాంబాబు, రమేశ్, వీరభద్రయ్య, శ్రీకాంత్, శరత్, సందీప్, శివకుమార్, శ్రావణ్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్స్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

ఉమ్మడి జిల్లాలో ఎంతో మందికి నృత్య కళాకారులుగా తయారు చేసి సేవలంఇంచిన ఆనంద్‌రాజ్ మాస్టర్ స్మారకార్థం పురస్కరించుకొని నృత్య విద్యార్థులు కళాకారుల నేతృత్వంలో జూన్ 4వ తేదిన జరుగనున్న హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో స్టేట్ లెవల్ డ్యాన్స్ పోటీలను నిర్వహించబోతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం కాంపిటేషన్‌కి సంబంధించిన పోస్టర్‌ని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుడిమళ్ల అనీల్‌కుమార్, డిఎస్ టెంపుల్ చైర్మన్ ఎలంటి సతీష్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.



# నేటి ప్రజావాణి రద్దు అదనపు కమీషనర్ ఇంచార్జి అనిస్‌ఉర్‌రసీద్

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ బల్దియాలో 15వ తేది సోమవారం జీడబ్ల్యు ఎంసీలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్టు జీడబ్ల్యూ ఎంసి ఇంచార్జి అదనపు కమీషనర్ అనిస్ ఉర్ రసీద్ ఆదివారం ఓ ప్రకటణలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూ ఎంసీ కార్యాలయానికి రాకూడదని కోరారు.




# తెలంగాణ ఉద్యమకారుడు శ్రీనాదరాజు నాగరాజు మృతి

## - నివాళులర్పించిన ఎమ్మెల్యే రాములు నాయక్

*జూలూరుపాడు, మే 14 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనాదరాజు నాగరాజు ఆదివారం గుండెఓటుతో మృతి చెందారు. సుమారు రెండు నెలల క్రితం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ప్రత్యేక చికిత్సలు చేయించారు. ప్రస్తుతం మందులు వాడుతూనే ఉన్నారు. ఆదివారం పాపకొల్లు దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి పూజల్లో పాలొనగని ప్రజలు చేశారు. ఇంటికి వెళ్లిన అనంతరం గుండెపోటు రావడంతో మృతి చెందారు. నాగరాజు మృతి వార్త తెలుసుకున్న నేతలు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాలులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. వైరా



ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ కొమ్ముగూడెం, కరివారిగూడెం గ్రామాల్లో పాదయాత్రలో ఉండగా సమాచారం తెలుసుకొని నాగరాజు ఇంటికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట లేళ్ల వెంకటరెడ్డి, దుద్దుకూరి మధుసూధన్‌రావు, ధరావత్ రాంబాబు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, సాయిల కృష్ణయ్య, పోతురాజు నాగరాజు, లకావత్ గిరిబాబు, లావుడ్యా సోనీ, సతీష్ కుమార్, నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, నున్నా రంగారావు, మోదుగు రామకృష్ణ, రామిశెట్టి రాంబాబు, బానోత్ ధర్మా, మంగీలాల్ నాయక్, నవీన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న గడల

*కొత్తగూడెం టౌన్, మే 14 - ప్రభాతవార్త:*



కొత్తగూడెంలోని శ్రీ శంకరాచార్య శ్రీ విద్యాపీఠంలో తెలంగాణ రాష్ట్రహెల్త్ డైరెక్టర్, జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ గడల శ్రీనివాసరావు దుర్గామాతను దర్శించుకున్నారు. శంకరమఠం గురువు అయిన ప్రముఖ విధ్వాంసులు, గౌరవ డాక్టరేట్ గ్రహీత కొచ్చర్ల సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద ఆశీర్వచనం చేశారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఏరియాజీఎం

*కొత్తగూడెం టౌన్, మే 14 - ప్రభాతవార్త:*



రుద్రంపూర్‌లోని శ్రీ సీతారామ దేవాలయంలో రుద్రంపూర్ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ తరపున 108 పర్యాయాలు హనుమాన్ ఛాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సింగరేణి ఏరియా జీఎం జక్కం రమేష్ కుటుంబ సమేతంతా పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్, సర్పంచ్ గుమ్మడి సాగర్, దేవాదాయ ధర్మకర్త కమలాకర్, ఆలయ అధ్యక్షుడు ఉపేందర్, ఆలయ సలహాదారు లట్టి జగన్‌మోహన్, భక్తులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో డబుల్ ఇంజన్ బీజేపీని ఢీ కొట్టిన కాంగ్రెస్

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్

*పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త:*



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంపై పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. కర్ణాటక గెలుపు దేశానికి ఓ సందేశం అని, వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని అన్నారు. ఇక బీజేపీ, బీఆర్ఎస్‌లకు కాలం చెల్లించదని, రాబోయేది కాంగ్రెస్ పాలననేనని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో డబుల్ ఇంజన్ బీజేపీ అవినీతి ప్రభుతవ్వాన్ని ప్రజలు సాగనంపారన్నారు. కర్ణాటకలో మోది పదిసార్లు రోడ్‌షోలు చేసినా ప్రజలు పట్టించుకోలేది, రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిందని అన్నారు. కర్ణాటకలో పార్టీకి మంచి మెజార్టీ ఇచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - పాపకొల్లులో వైభవంగా శోభాయాత్ర

*జూలూరుపాడు, మే 14 - ప్రభాతవార్త:*



హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం మండలంలోని పాపకొల్లు గ్రామంలో భక్తిశ్రద్ధతలో ఘనంగా నిర్వహించారు. గుండెపుడి, వెంన్నపాలెం గ్రామాల్లో ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు చేశారు. పాపకొల్లు గ్రామంలోని ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం నుంచి ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులతో కలిసి హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, బానోత్ సక్రు నాయక్, కడియాల పుల్లయ్యా, అరిగెలా నరసింహారావు, పూసల శ్రీనివాసాచారీ, ఉరిమెళ్ల రామారావు, కృష్ణయ్యా, రామిశెట్టి రాంబాబు, వందనపు నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

*చుంచుపల్లి, మే 14 - ప్రభాతవార్త:*

మండలంలోని విద్యానగర్ పంచాయతీలోని రాంనగర్‌లో నాగుబండి రాంబాబు సూపర్ మార్కెట్‌లో చుంచుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా హనుమాన్ చిత్రపటానికి పూలమాల వేసి సంఘం పెద్దలు నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పెద్దలు పళ్లు, మజ్జిగ భక్తులకు పంపిణీ చేశారు.



## ఘనంగా రామాంజనేయ స్వామి జయంతి వేడుకలు

*చుంచుపల్లి, మే 14 - ప్రభాతవార్త:*



మండలంలోని రామాంజనేయకాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామాంజనేయ స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఉపయోగపడుతాయి

*పాలకుర్తి, మే14 ప్రభాతవార్త :*

పేద విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ఉపయోగపడుతాయని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నిరుపేద విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ అందిస్తున్న టీఎస్ యుటీఎఫ్ సంఘం బాధ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని పేద విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే ఈ కోచింగ్‌లు బాగా సహకరిస్తాయని అన్నారు. తనవంతు సహకారంగా విద్యార్థులకు ఇంగ్లిష్ గ్రామర్ పుస్తకాలు అందచేశారు. కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు వీరమల్ల బాబయ్యా, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్ తరగతుల నిర్వాహకులు ఎస్.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.






## శివానంద ఆశ్రమంలో హనుమత్ జయంతి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

భద్రాచలంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ వెనుక గల శ్రీ శివానంద ఆశ్రమంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృతాలు, పళ్ళ రసాలతో అభిషేకం చేసిన అనంతరం తమలపాకుల అర్చన చేశారు. తదుపరి 42 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కమలారాజ శేఖర్, కార్యదర్శి శ్రీలక్ష్మి మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దివ్యాంగుడికి తీవ్రగాయాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని గంగోలు గుర్రవేముల గ్రామాల మధ్య ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎం.గోపాలకృష్ణ అనే దివ్యాంగుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. ద్విచక్రవాహనంపై వెళ్తున్న గోపాలకృష్ణను ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని 108 ద్వారా భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## విధుల్లో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గత 16 రోజులుగా సర్వీసును రెగ్యులర్ చేయాలంటే సమ్మెలో ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెను విరమించి ఆదివారం విధుల్లో చేరారు. ఆదివారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో దుమ్ముగూడెం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులందరూ ఎంపీడీవో జీ.ముత్యాలరావుకు విధుల్లో చేరుతున్నట్లు రిపోర్టు చేశారు. అనంతరం సంబంధిత గ్రామపంచాయతీలకు వెళ్ళి విధుల్లో పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, మే 14, ప్రభాతవార్త

మండలంలోని బురాన్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపెల్లి రవిగౌడ్ సరితల కూతురు శ్రావణి సురేష్‌గౌడ్‌ల వివాహం ఆదివారం బురాన్‌పల్లి గ్రామంలో జరుగగా వివాహ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసల మదు, సర్పంచ్ సుధుల దేవేందర్, ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, బిజ్జల సోమయ్య యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో పోటెత్తిన హనుమాన్‌భక్తులు

**-హనుమాన్ జయంతి సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తజనం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు ఆదివారం హనుమాన్ భక్తులు భారీగా తరలి వచ్చారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ మాల ధరించిన భక్తులు పర్ణశాలలోని శ్రీసీతారామ చంద్రస్వామివారిని దర్శించుకున్నారు.



హనుమాన్ భక్తులతో పర్ణశాల కిటకిటలాడింది. పర్ణశాల సమీపంలోని సీత వాగు వద్ద సీతమ్మవారి నారచీరల ప్రదేశం కూడా భక్తులతో నిండిపోయింది. సమీప గోదావరి నదిలో హనుమాన్ భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# డిస్మిస్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

భూపాలపల్లి, మే14, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో వివిధ కారణాలతో డిస్మిస్ అయిన 46 మందికి తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐఎన్‌టియుసి బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఎక్కడ లేని విధంగా భూపాలపల్లి ఏరియాలో మాత్రం 46 మంది కార్మికులను అకారణంగా డిస్మిస్ చేయటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ కారణాల వలన విధుల సక్రమంగా నిర్వహించలేదని, అదే విధంగా అనారోగ్య కారణాలతో కనీసం 100 మస్టర్లు చేయలేని వారు డిస్మిస్ కావటం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు డిస్మిస్ అయిన కార్మికులు ప్రతి రోజు జీఎం కార్యాలయం చుట్టూ తిరగటం జరుగుతుందని అన్నారు. మరో సారి అవకాశం ఇవ్వాలని డిస్మిస్ కార్మికులు తిరుగుతున్నారని,



ఈ క్రమంలో ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 46 మంది డిస్మిస్ అయి 10 మాసాలు గడుస్తున్నా వారి విషయంలో సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పట్టించుకోవటం లేదని అన్నారు. ఈ క్రమంలో డిస్మిస్ అయిన కార్మికులు పొట్టకూటి కోసం రోజు వారి కూలి పనిచేస్తున్నారని అన్నారు. డిస్మిస్ అయిన కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, ఇందుకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచీ నాయకులు సిరంగి రాజయ్య, వేణుగోపాల్ యాదవ్, బండి శ్రీనివాస్, క్రిష్ణ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం

ఎడ్యుకేషన్ కేయూ, మే14 ప్రభాతవార్త :

క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం అని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ వైస్ ప్రెసిడెంట్ తోట నర్సయ్య లింగం అన్నారు. వాసవిక్లబ్ రీజియన్ నాల్గవ చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నగరంలోని సీకెఎం కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన రీజియన్ స్పోర్ట్స్ మీట్‌లో ముఖ్య అతిథిగా విచ్చేసి మారథాన్, చెస్, షటిల్ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తూ మాట్లాడారు. కోవిడ్ తరువాత ఆరోగ్య పరిస్థితులలో చాల మార్పులు వచ్చాయని, వయసుతో నిమిత్తం లేకుండా రోగాల బారిన పడుతున్నారన్నారు. మహిళలు కూడా తమ ఆరోగ్య పరిరక్షణలో వ్యాయామం ముఖ్య భాగం చేసుకోవాలని అన్నారు. క్రీడాకారులు మార్చ్‌పాస్ట్ కూడా చేశారు. రీజియన్ మొదటి మహిళా వల్లాల శైలజ, వాసవిక్లబ్ వరంగల్ కోశాధికారి




గన్ను సంపత్‌కుమార్, వాసవి క్లబ్ ప్రతాపరుద్ర కార్యదర్శి టి.రమేష్‌బాబు, వాసవిక్లబ్ అభ్యుదయ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, వాసవిక్లబ్ వనిత క్వీన్స్ అధ్యక్షులు తాటికొండ కృష్ణవేణితోపాటు క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. మొదటగా మారథానన పందెంను కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.శశిధర్ జెండా ఊపి ప్రారంభించారు. చెస్ పోటీని దొడ్డ మోహన్‌రావు ప్రారంభించగా, షటిల్ పోటీలను జెసీఐ ప్రతినిధి కార్తిక్ సుతారి ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో బొడ్ల మోహన్, వల్లాల నాగేవ్వర్‌రావు, పుల్లూరు కిశోర్, రేగొండ రమేష్, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఓటరును కలుస్తాం... ఆలోచింపజేస్తాం

**- బీఎస్పీ విధానాలను వివరిస్తాం...**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**





కొత్తగూడెం, మే 14 - ప్రభాతవార్త:

ఈ ఏడాది మే 14 నుంచి కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్న ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరినీ వ్యక్తిగతంగా కలిసి బీఎస్పీ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో వారికి అర్థం అయ్యే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తెలిపారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని పాత కొత్తగూడెంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతీ రోజు వెయ్యి మంది ఓటర్లను కలవాలని లక్ష్యంగా నిర్దేశించుకొని అందుకు తగ్గట్టుగా ప్రణాళికా బద్దంగా ముందుకు సాగుతున్నామని వివరించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు అప్పటి బీఆర్ఎస్ ఇప్పటి బీఆర్ఎస్‌ను గెలిపించి ఏ విధంగా మోసపోయారో సవివరంగా చెప్తున్నామని, ప్రజల నుంచి తమకు మంచి స్పందన వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగా రవిశంకర్, ఇమ్మడి కోటి, నర్సమ్మ, సిద్దెల వంశీ, సంజయ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎడవల్లి

పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని శేఖరంబంజర గ్రామంలో నెలకొల్పిన బొడ్డురాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు, పూజారులు ఎడవల్లికి ఘన స్వాగతం పలికారు. శాలువ కప్పి సత్కరించారు. బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరవ్వడం చాలా సంతోషంగా ఉందని, ముత్యాలమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. కొండం వెంకన్న గౌడ్, ఓబీసీ అధ్యక్షుడు బానాల నరసింహా చారీ, బాలు నాయక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచ శాస్త్రీరోడ్‌లోని దశావతారములు గల శ్రీ సీతారామాలయంలో ఆంజనేయస్వామివారికి తమలపాకు పూజలు, అభిషేకాలు, సింధూరంతో కూడిన పూజలను భక్తులచే ఆలయ వేద పండితులు శ్రీనివాసాచార్యులు జరిపించారు. హనుమత్ జయంతి సందర్భంగా సూర్యాపేట నుంచి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కళాకారుల బృందం హనుమద్ గానం హనుమత్ చాలీసా రామగానం ఆలపించారు. అనేక అవార్డులు పొందిన చిన్నారులు దాక్షిని, శ్రీహిత, జశ్వితలు చక్కటి రామగానం, హనుమత్ గానంతో భరటనాట్యం చేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ పాల్వంచ కన్వీనర్ చలువాది ప్రకాష్ ఆధ్వర్యంలో చిన్నారులకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, పసుమర్తి నిర్మల, చితిరాల స్రవంతి, తాటికొండ స్వప్న, పార్వతి, బ్రహ్మాజీ, ఆలయ సిబ్బంది కాశీ, శివ, నరసమ్మలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి పూజలు

పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త:



పాల్వంచలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాలొనగని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం దేవాలయం ప్రధాన పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బందెల శ్రీనివాస్, మేడిది సంతోష్‌గౌడ్, కనగాల రాంబాబు, మల్లెల నాగేందర్, కబీర్, మల్లెల రవిచంద్ర, పాండురంగాచారీ పాల్గొన్నారు.

## రేపటి నుంచి సీఎం కప్ క్రీడలు

ములకలపల్లి, మే 14 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్- 2023 క్రీడలు 16, 17 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఆదివారం తెలిపారు. క్రీడాకారుల్లో బాలురకు అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 15 నుంచి 35 ఏళ్లలోపు వారు ఈ క్రీడలకు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 9959585974ను సంప్రదించాలని ఎంపీడీవో తెలిపారు.

## ముదిరాజ్ మహాసభ యూత్‌రాష్ట్ర కార్యదర్శిగా గోరెంట్ల యాదగిరి

స్టేషన్‌ఘన్‌పూర్, మే14 ప్రభాతవార్త :

తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని శివునిపల్లి గ్రామానికిచెందిన గోరంట్ల యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ నియామక పత్రాన్ని యాదగిరికి అందచేశారు. ఈసందర్భంగా ఆదివారం యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని యువత, మహిళ విభాగాలతోపాటు అనుబంధ విభాగాలకు ముదరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల సంప్రదింపులతో కమిటీల నిర్మాణం చేయడంలో తనవంతు కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు బండప్రకాష్‌కు, సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాసన, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ

## క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత

లక్ష్మీదేవిపల్లి, మే 14 - ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగన సెక్రటరీ లావుడ్యా పూర్న తండ్రి లావుడ్యా భద్రు జ్ఞాపకార్థం పెద్దతండా క్రికెట్ క్లబ్, రెండు టీం సభ్యులకు 22 మందికి టీషర్ట్‌లను అందించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సూచనలతో లావుడ్యా పూర్ణ వీటిని అందించారు. రానున్న కాలంలో మీ అందరి సహకారాలతో గ్రామ అభివృద్ధికి, సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తోడ్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, భూక్యా వర్మ, నుణావత్ అశోక్, వినోద్, సురేష్‌బాబు, శ్రీహరి, చంటి, గణేష్, లోకేష్, వీరన్న నాయక్, అనీల్ నాయక్‌లు పాల్గొన్నారు.

## కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, మే 14 - ప్రభాతవార్త:



కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీదాసాంజనేయ స్వామి మందిరం లక్ష్మీదేవిపల్లిలో రథయాత్రలో పాల్గొన్నభక్తులకు వేసవికాలం వల్ల దాహార్తిని తర్చీడం కోసం మజ్జిగ, జ్యూస్ పంపిణీ చేశారు. గత 12 సంవత్సరాలుగా కూరా బాలకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా సహాయం కోసం వస్తే తమవంతుగా సాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, ప్రదీప్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం, మే 14 - ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి సందర్భంగా పోస్టాఫీస్ సెంటర్‌లో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని అన్నదానం చేశారు. కిరణ్, దాము ఆధ్వర్యంలో ఈ అన్నదానం జరిగింది. పూజలు చేసిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, కాపు కృష్ణ, చిలుక రవి, సత్యనారాయణ, ఫిషన వెంకట్, పోస్టాఫీస్ యూత్ పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి

**-బైపాస్ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: అపార కరుణ, అంకితభావానికి ప్రతీక హనుమమాన్ జయంతి అని, ఆంజనేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఖమ్మం పర్ణశాలలోని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హనుమాన్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్ఆర్ నగర్ కాలనీలోని హనుమాన్ జయంతి సందర్భంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి పువ్వాడ ఆవిష్కరించారు. అనంతరం బైపాస్ రోడ్డు 10వ డివిజన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ భక్తఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరై మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభోత్సవం చేశారు. వేద పండితులు, అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి పువ్వాడకు స్వాగతం పలుకగా వేద మంత్ర ఉచ్ఛరణలతో అభిషేకం చేసి స్వామి వారి నాభిశిల విగ్రహాన్ని ఆవిష్కరించారు. యాగశాలలో చేపట్టిన యాగఆహుతి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పవిత్ర జలాలు, పంచాంబృతలు, వడమాల, తమల పాకులతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం క్షీరాభిషేకం చేశారు. జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. 30 వేల మంది భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదానంను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. హనుమంతుని జీవితం, ఆదర్శభావాలు మనకు ఎల్లవేళలా స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. సంకట విమోచనుడు అందరి కష్టాలను తొలగించి, కష్టాలను ఎదుర్కొనే శక్తిని ప్రజలందరికీ ప్రసాదించాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఎదురయ్యే సంక్షోభాల నుంచి బయట పడి, ఆయురారోగ్యాలతో ఉండాలని హనుమంతుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మయోర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు సరిపుడి రమాదేవి సతీష్, రవి, పగడాల నాగరాజు, దేవభక్తుని కిషోర్‌బాబు, గొల్లపూడి రాంప్రసాద్, షకీన, ఏచ్చు ప్రసాద్, సురేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.






## అమ్మలకు సత్యమార్గం అండా దండ

**భవానీ వృద్ధాశ్రమంలో చీరెల పంపిణీ**

ఖమ్మం, మే 14, ప్రభాతవార్త: మదర్స్‌డేను పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని సత్యమార్గం యూత్ సర్వీస్ సొసైటీలో వృద్ధులకు చీరెలు పంపిణీ చేశారు. ముస్తఫానగర్‌లో ఉన్న భవానీ వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు గడిచిన 17 సంవత్సరాలుగా సత్యమార్గం అధినేత్రి డా. శ్రీలక్ష్మి చీరెలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. ఈఏడాది కూడా సత్యమార్గం ఆధ్యంలో వృద్ధులకు రూ.10 వేలు విలువచేసే చీరలు, దుప్పట్లు, దిండ్లు, మిఠాయిలు, పండ్లు పంచారు. కని పెంచిన వారి ప్రేమకు దూరమై అభాగ్యులుగా బతుకుతున్న అమ్మలకు చేయూతనిచ్చే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యమార్గం ట్రెజరర్ నగేష్, సుబ్బలక్ష్మీ, చంద్రశేఖర్, నగేష్, కళ్యాణి, మంజుల పాల్గొన్నారు.

## పదండి పల్లెకు పోదాం ఆవో గావ్ ఛలో ఐఎంఏ : ఇండియన్ మెడికల్

చర్ల ప్రభాతవార్త: అసోసియేషన్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో మీ కోసం మేమున్నాం సహాయక సమితి చర్ల, మారు తి పారా మెడికల్ అకాడమీ భద్రాచలం వారి సౌజన్య ంతో ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఉన్న త పాఠశాల, చర్ల వద్ద భారీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 850 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు, ఆర్థోపెడిక్ ఉపకరణాలు పంపిణీ చేశారు. 9 రకాలకు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లు, గుండె, ఎముకలు, స్త్రీ, చిన్న పిల్లలు, జనరల్, చర్మ వ్యాధి, దంత, కంటి వైద్యం మొదలైన వైద్యులచే ఉచిత వైద్య సేవలు అందించారు. మొత్తంగా సుమా రు రూ.6లక్షల మం దులు, ఉపకరణాలు పంపిణీ చేశారు. మండలంలోని ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై పరీక్షలు చేయిం చుకోవడం ఎంతో సంతోష దాయకం. ఐఎంఏ, మీకో సం మేమున్నాం ముర్ల రమే ష్, ముగ్గల రవీంద్ర ప్ర సాద్ మొదలైన వారి వితం ణలతో ఫ్రూట్స్, బ్రెడ్స్, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయ వంతం చేయడానికి తమ సేవలందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: హనుమాన్ జయంతి పర్వదిన సందర్భంగా శ్రీరాంనగర్ రోడ్‌నెం.9లో గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి అభయ ఆంజనేయ స్వామివారికి ఆలయ అర్చకులు మళ్లపూడి లక్ష్మినారాయణ మదు శర్మలు అష్టోత్తర శతకలు, తమలపాకులతో అభయ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, పులిహోర వితరణ చేశారు. శ్రీ అభయ ఆంజనేయ ఆలయం కమిటీ అధ్యక్షులు దాసరి వెంకన్న, కార్యదర్శి గుడిపూడి మాదవరావులు మాట్లాడుతూ.. అపార కరుణ, అంకితభావనికి ప్రతీక హనుమాన్ జయంతి అని, ఆంజనేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి కోటయ్య, ఉపాధ్యక్షులు తన్నీరు శ్రీను, సహాయ కార్యదర్శి నాంచారయ్య, ఆర్థిక కార్యదర్శి సారిక నర్సయ్య, ఇసి మెంబర్లు చల్లా కృష్ణారెడ్డి, మారగాని నాగబాబు, గుర్రం ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ప్రేమ అమృతం

**-చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో అలివేలుకు ఘనసన్మానం**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త : అమ్మ ప్రేమ అమృతం అని మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని బంజర గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న దారా అలివేలు చేసిన సేవలకు చేయూత ట్రస్ట్ నుండి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కరోనా సమయంలోను, వరద సమయంలోను, పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఆపదంటూ వచ్చి ఆసుపత్రి మొదటి తలుపు తట్టగానే ముందు ఉండి తలుపు తీసి వైద్యం అందించడంలో ఆమె పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. పేరుకు అటెండర్ మాత్ర కానీ ఆసుపత్రి 24 గంటలు ఆమె డ్యూటీలో అందగా పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వచ్చిన పేషెంట్లను ప్రేమతో పలకరిస్తూ వైద్యం చెబుతూ మానసిక రోగానికి మందుగా ఆమె మాటలతో ఆరోగ్యంగా తిరిగి పంపటంలో ఆమెకి ఆమె సాటి లేరని అన్నారు. ప్రమాద సంఘటనలు జరిగిన సమయంలో గాయపడిన వారికి ధైర్యంతో చిరునవ్వుతో ధైర్యాన్ని కలిపిస్తూ ఆమె సేవలు చేసే వారన్నారు. మాతృ దినోత్సవ సందర్భంగా అలాంటి మంచి సేవకురాలికి సత్కారం చేయటం గొప్ప వరంగా భావించామన్నారు. అనంతరం ఆమెతో చేయూత ట్రస్ట్ నుండి చీరను బహూకరించారు. ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, సభ్యులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, గాదె నర్సిరెడ్డి, కైపు చిననాగిరెడ్డి, కే.వెంకటేశ్వర్లు, కైపు రామచంద్రారెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, నిమ్మల గణేష్, కామిరెడ్డి నరసింహారెడ్డి, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## దాసాంజనేయస్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వీరయ్య



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త: హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం తాతగుడి సెంటర్ శ్రీ దాసాంజనేయ స్వామివారి దేవాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరేయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వారు సాదరంగా ఆహ్వానించి దృశ్యాలు సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వెంకటేశ్వరరావు కాలనీలో ఆంజనేయస్వామి వారిగుడి వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీతా రామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

# లక్షలు వెచ్చించినా లక్ష్యం నెరవేరని గ్రామీణరోడ్డు



**దంతాలపల్లి, మే14, ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల రోడ్లను అభివృద్ధి పరిచేందుకు లక్షలాదిరూపాయలు వెచ్చిస్తున్నప్పటికి శాశ్వత పనులు చేయకపోవడంతో దంతాలపల్లిమండల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్నారు. నియోజకవర్గంలో మూడు జిల్లాలకు కూడలిగా ఉన్న దంతాలపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలకు గతంలో రోడ్ల సౌకర్యం కల్పించినప్పటకి నిర్మాణ పనులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ముఖ్యంగా దంతాలపల్లి నుండి కొమ్ములవంచ, తూర్పుతండా నుండి రామవరం, వేములపల్లి నుండి దొనకొండ, రేపోని నుండి లక్ష్మీపురం తదితర గ్రామాలకు సరైన రోడ్లు లేకపోవడంతో గ్రామాలకు బస్సులు రావాలంటే ఆర్టీసి డ్రైవర్‌లు జంకుతున్నారు. గతంలో ఉల్లెపెల్లి, రామవరం, రేపోని, నిజానపురం, ఆగపేట గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. అయితే గత రెండుసంవత్సరాలుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతోపాటు రోడ్డుకు ఇరువైపుల చెట్లు పెరుగడంతో బస్సులు నామమాత్రంగానే నడుస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం సంబందిత సమస్యలను పరిష్కరించి సంబందిత గ్రామాలతో పాటు శివారు తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# వరికోత మిషన్‌ల కొరతతో రైతులు ఆందోళన

## రామప్ప ఆయకట్టులో వరికోతలు ప్రారంభం



**వెంకటాపూర్, మే 14, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో గత రెండు రోజులుగా వరికోతలు ప్రారంభమయ్యాయి. ఆయకట్టు పరిధిలో వరికోత మిషన్‌ల కొరత కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోనే మేజర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో ఒకటైన రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో ఈ సంవత్సరం అధికారికంగా 5,600 ఎకరాలు, అనధికారికంగా మరో 2500 ఎకరాల ఆయకట్టులో వరిసాగు చేశారు. రామప్ప ఆయకట్టు పరిధిలో పాలంపేట, లక్ష్మీదేవిపేట, నల్లగుంట, వెంకటాపూర్, ఎల్లారెడ్డిపల్లె, రామంజపూర్, వెళ్తుర్లపల్లె, నారాయణగిరి పల్లె తదితర గ్రామాల రైతులు బిపిటి, జెజిఎల్, 1001, 1010 తదితర వరి వంగడాలను సాగుచేశారు. వరిపొలాలు కోతలకు వచ్చిన క్రమంలో అకాల వర్షాలు రావడంతో వరిగొలుసుల నుండి వడ్లు రాలిపోయి రైతులు నష్టపోయారు. ఈ క్రమంలో వరిపొలాలు బురదమయం కావడంతో పొలాలు ఎండిపోయే వరకు కనీసం పది రోజులు పట్టింది. వరిపొలాలు ఒకేసారి కోతలకు రావడంతో వరికోత మిషన్‌లు కొరత ఏర్పడి రైతులు ఆవేదన చెందుతున్నారు. మిగతా ప్రాంతాల్లో ఉన్న వరికోత మిషన్‌లు రామప్ప ఆయకట్టుకు రావాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణలోనూ కర్ణాటక తీర్పే వస్తుంది

## కర్ణాటకలో పార్టీవిజయంపై నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన జాతీయ కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ బెల్లయ్యనాయక్

**మహబూబాబాద్, మే14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటక తీర్పు వెలువడనుందని జాతీయ కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలోని ఎరుకు నియోజకవర్గంలో బిజెపి తరుపు నుండి మాజీ మంత్రి, అత్యంత సంపన్నుడైన బిపి పటేల్ నిలబడగా అతనిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన సామాన్య నాయకుడు పోటీచేసి ఘనవిజయం సాధించాడంటే అక్కడి ప్రజలు బిజెపిని ఎంతగా తిరస్కరిస్తున్నారో అర్ధమవుతుందన్నారు. అంటే అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతటి అభిమానాన్ని చూపుతున్నారో దీనికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. తెలంగాణలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే అధికార పార్టీ చేతులు తడుపాల్సిందే. రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి పార్టీలు ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు. సిఎం కేసీఆర్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. గతంలో సిఎం కేసీఆర్‌కు పాత కారు ఉండేదని దానిలో డిజిల్ పోయించడానికి కూడా డబ్బులు ఉండేవి కావని ఇప్పుడు ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయె సమాదానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో 24లక్షల ఎకరాల భూమి ప్రజలకు ఇస్తే ఇప్పుడు రైతువేధిక, స్మశానవాటికల పేరుతో తిరిగి అట్టి భూములను బిఆర్ఎస్ లాక్కుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిజిటల్ సర్వే చేసి ప్రతిగ్రామంలో ఏ ఒక్క రైతుకు గజం తేడా లేకుండా సరిచేసి శాశ్వత పట్టాపాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. రాష్ట్రంలో గత 16రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెచేస్తుంటే వారి సమస్యను పట్టించుకోకపోవడమే కాకుండా వారిని విదుల్లో చేరాలని లేని పక్షంలో ఉద్యోగం ఊడుతుందని అల్టిమేటం జారీచేయడం ఎంటని దుయ్యబట్టారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా పూర్తిచేయలేదని, దీంతో నిరుద్యోగులు మానసికంగా ఒత్తిళ్లకు లోనై గుండెపోటుతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాదించుకున్న తెలంగాణ ప్రభుత్వంలో సిఎం కేసీఆర్‌కు మాత్రమే 1వ తారిఖున జీతం వస్తుందని ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం 15వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో గద్వేల్ నుండి సిఎం కేసీఆర్ పోటిచేయనని అంటున్నాడంటే అక్కడ ఓడిపోతాననే భయంతో పోటీచేయట్లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ నుండి పోటిచేసినా ఓడిపోవడం ఖాయం అని అభివర్ణించారు. కేసీఆర్ పాలనను అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయని, బిఆర్ఎస్ పార్టీ సముద్రంలో మునిగిపోయే నావలాంటిదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 80సీట్లు రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్టిసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, ఓబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి పద్మజవెంకటేశ్వర్లు, ఒబిసి పట్టణ అద్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, రవినాయక్, శంకర్‌నాయక్, కిషన్‌నాయక్, యుగేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మామిళ్ల రాజెందర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జివోస్ నాయకులు



**వరంగల్ ప్రభాతవార్త మే 14:**

టిఎన్‌జివోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజెందర్ జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా టిఎన్‌జివోస్ నాయకుల ఆద్వర్యంలో ఆదివారం నగరంలోని అతిధి అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదులుగా జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్, జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఉధ్యోగుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ టిఎన్‌జివోస్ సంఘానికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. వారి హయాంలో ఉధ్యోగుల సమస్యలు ఒక్కోటి పరిష్కారం అవుతున్నాయని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ రాష్ట్ర నాయకులు వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహా అధ్యక్షులు లావుడియా హేమానాయక్, సహాయ కార్యదర్శులు తోట చందర్ రావు, ధుర్గారావు, గంగాధర్, వెటర్నీ ఫోరం కార్యదర్శి సతీష్, మార్కెట్ ఫోరం నాయకులు శివ, యూనియన్ నాయకులు చిరంజీవి, శంకేసి రాజేశ్, గణేశ్, భరత్, ఆశ్రమ నిర్వాహకురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో భద్రత కరవైన ఉద్యోగులు



## ములుగు ఎమ్మెల్యే సీతక్క

**గూడూరు, మే 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు భద్రత కరవైందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ బ్రతుకులు బాగుపడతాయని భావించిన ఉద్యోగులకు ప్రభుత్వ మొండి వైఖరి వల్ల నిరాశ నిస్పృహలే మిగిలిపోయయాని ములుగు ఎమ్మెల్యే, ఎఐసిసి మహిళా కార్యదర్శి డాక్టర్ సీతక్క అన్నారు. గూడూరులో ఐకెపి విఓఎలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆదివారం స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి సీతక్క సందర్శించారు. ఈ సందర్బంగా సమ్మె చేస్తున్న విఓఎలకు తన పూర్తి సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ ప్రతే ్యక రాష్ట్రం ఏర్పడితే తమ ఉద్యోగాలకు భధ్రత లభిస్తుందని, మెరుగైన జీవితాలు గడపవచ్చని భావించిన రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగులు ఆశ పడ్డారని, కాని ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్న ఉదో ్యగుల గొంతులను బలవంతంగా నొక్కేసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నిన్నటి వరకు తమ సర్వీసులు రెగ్యులర్ చేయాలని సమ్మె బాట పట్టిన జూనియర్ పంచాయతి కార్యదర్శులను బెదిరించి, భయపెట్టి వారు విధుల్లో చేరే విధంగా వ్యవహరించారన్నారు. తమను సెర్ప్ ఉదో ్యగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐకెపి విఓఎలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉదో ్యగ భధ్రత కల్పించాలని చేస్తున్న డిమాండ్స్ న్యాయమైనవేనన్నారు. 28 రోజులుగా విఓఎలు చేస్తున్న సమ్మెను పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వెంటనే విఓఎలను చర్చలకు పిలిచి విఓఎల డిమాండ్లను పరిష్కరించాలని సీతక్క డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా విఓఎలు సీతక్కకు వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, పిఎసిఎస్ వైస్‌చైర మ్రన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, యాకుబ్‌పాషా, బుడిగె సతీష్‌గౌడ్‌లతో పాటు పలువురు ఆ పార్టీ

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 14:**

మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ముల్కనూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శనిగరం సదానందం కుమార్తె వివాహానికి ముఖ్య అతిదిగా పాల్గొని వివాహం ఆద్యంతం వారి కుటుంబంతో ఆనందంగా గడిపాడు. ఈ వేడుకలకు జడ్పిటిసి వంగ రవి, ఎంపిపి జక్కుల అనిత రమేశ్, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మారపాటి మహెందర్



రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుల కార్యదర్శులు, కార్యకర్తలు అతితరులు పాల్గొన్నారు.




# తెలంగాణలోని పల్లెలు దేశానికే ఆదర్శం

### -సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి గెలుపు- ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ రేగా , ఎంపీ నామ

**టేకులపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణలోని పల్లెలు దేశానికే ఆదర్శంగా మారాయని నేడు ప్రతి గ్రామంలోని రూపురేఖలు మారిపోతున్నాయని ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఖమ్మం ఎంపీ నామనాగేశ్వరావు,ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్‌లు అన్నారు. అదివారం టేకులపల్లిలో ఆత్మీయ





సమ్మేళన ర్యాలీ బేతంపూడి నుండి టేకలపల్లి వరకు నిర్వహించారు. ఆనంతరం నియోజక వర్గ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళన సభలో పలువురు మాట్లాడారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ అభిమానులు ఎంతో మంది ఉన్నారని, కొంత మది ఎక్కడి నుంచో ఇక్కడికి వచ్చి స్వార్థ పూరిత రాజకీయాలకు తెరలేపుతూ కాకమ్మ కబుర్లు చెబితే నమ్మె పరిస్థితులలో ప్రజలు లేరన్నారు. బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను విమర్శించే వారిని నిగ్గదీసి అడగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జాతీయస్థాయిలో అబ్‌కి బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్‌ను, బీఆర్ఎస్ పార్టీగా మార్చి దేశ స్థాయిలో ప్రబంజనం సృష్టిస్తున్నారన్నారు. తెలంగాణలోని ప్రజలు వేరే రాష్ట్ర, దేశాలకు వెళ్లి కూలీ పనులకు వెళ్లేవారని, తెలంగాణ సాధించుకున్న తర్వాత సుమారు 20 లక్షల మంది పక్క రాష్ట్రాల నుండి తెలంగాణలో వచ్చి కూలి చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి అంటే ఇది అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కూడా ఎన్నో సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.మన రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో కూడా లేవని అన్నారు. రైతులకు రైతు బీమా, రైతుబంధు, ఎకరాకు రూ.10 వేల పెట్టుబడి సాయం, ఉచిత కరెంట్, అందిస్తూ రైతును తెలంగాణలో రాజుగా చేయడం సీఎం కేసీఆర్ ఘనత అన్నారు. నిరుపేదింట ఆడపడుతులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లతో అంగరంగ వైభవంగా కల్యాణం చేసుకునేందుకు రూ.లక్ష ఇచ్చి పెండ్లి కానుకగా అందిస్తున్నారు అన్నారు. కంటి వెలుగు యావత్తు



దేశానికే ఆదర్శంగా మారిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా కొన్ని కొట్లాది మంది కంటి పరీక్షలు చేయించుకుని కళ్లద్దాలు, కంటి శస్త్ర చికిత్సలు, ఐడ్రాప్స్ లాంటివి తీసు కుని లబ్ది పొందారన్నారు. నేడు ప్రతి గ్రామాల రూపపురేఖలు మారిపోతు న్నాయన్నారు. ప్రయాణించేందుకు సీసీ రోడ్లు, రాత్రి వేళల్లో వీధిలైట్లు, తాగునీరు అందించేందుకు ప్రతి ఇంటికి నాల్లా కనెక్షన్, వీధులు పరిశుభ్రంగా ఉండేందుకు డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు, పచ్చని చెట్లు, రైతు వేదికలు తదితర వాటితో తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా మారాయన్నారు. కొంతమంది తనను అప్రతిష్ట పాలు చేసేందుకు బురద జల్లుతున్నారని, అలాంటి వారికి బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల ఆటంకాలు పెడుతుందని నేడు 157 మెడికల్ కాలేజిలు కేంద్ర ప్రభుత్వం దేశంలో అమలు చేసిన మన రాష్ట్రానికి మాత్రం ఒక్కటి కూడా ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా మెడికల్ కాలేజిలు మంజూరు చేయాలని ఎన్ని సార్లు అడిగినా కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలోని ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజిలు మంజూరు చేయడం



జరిగింది.అందులో భాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు మెడికల్ కాలేజిలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మన రాష్ట్రానికి అడు ఆడుగున కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృట్టిస్తుందన్నారు. రైతులు, రైతు కూలీలు అభివృద్ధి చేందకూడదని మూడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందని, రైతులు వాడే విద్యుత్‌కు మీటర్లు బిగించాలని కేంద్ర ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేయడంతో పార్ల మెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టె సమయంలో అడ్డు పడాలని కేసీఆర్ ఆదేశించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నో పథకాల అమలు చేసుకొని అభివృద్ధి చేసుకున్నామని అందులో భాగంగానే 390కోట్ల రూపాయలతో టేకులపల్లి మండలంలోని గ్రామ పంచాయతీలలో సీసీ రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు అభిమానులు అందరు కలసి మెలసి కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలని అన్నారు. బయటవారిని అవకాశం ఇవ్వద్దని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలంటే ఇల్లందు నియోజకవర్గం నుంచి హరిప్రియను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్వోపై బీఆర్ఎస్ నేత దాడి

### - విధులు బహిష్కరించిన సింగరేణి అధికారులు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓసీ రక్షణాధికారి శివప్రసాద్‌పై బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం దాడి చేశారు. శ్రీనివాస్‌రెడ్డి సింగరేణి కార్మికుడిగా జేకే ఓసీ ఫిల్టర్ బెడ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. విధులకు వచ్చిన ఆయన మస్టర్ రిజిస్టర్‌లో సంతకం చేసి విధులు నిర్వహించక పోవడంతో సేఫ్టీ అధికారి శివప్రసాద్ డ్యూటీ ఎందుకు చేయడం లేదని శ్రీనివాస్‌రెడ్డిని ప్రశ్నించారు. ఈ క్రమంలో నేను అధికార పార్టీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా ఉన్నాను, నా ఇష్టం డ్యూటీ చేయను మస్టర్ పడి పోతాను నువ్వేం చేస్తావ్ చేసుకోపో అంటూనే, నేను ఇప్పటికే మర్డర్లు చేసి వచ్చాను, అవసరమైతే నిన్ను కూడా మర్డర్ చేస్త అంటూ బెదిరించాడని శివప్రసాద్ ఆరోపించారు. మాటామాటా పెరిగి జేకే కాలనీలో తనపై శ్రీనివాస్‌రెడ్డి చేయి చేసుకున్నారని ఆ అధికారి



తెలిపారు. కాగా సింగరేణి అధికారులు నిరసన తెలుపుతూ ఆదివారం విధలను బహిష్కరించారు. అనంతరం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజుకు అధ్యక్షుడు పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. తక్షణమే

## రామకృష్ణాపురంలో హనుమాన్ జయంతి వేడుకలు

*కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:* రామకృష్ణాపురంలో ఆదివారం సువర్చలా సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన్నట్లు హనుమాన్ భక్త మండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాసచారి తెలిపారు.ఉదయం 10గంటలకు స్వామి వారికి అత్యంత భక్తిశ్రద్దలతో చాలీసా పారాయణం పండితులు మహంకాళి రాజశేఖర్‌శర్మ, మద్దిపట్ల నర్సింహ ఫణిల ఆధ్వర్యంలో నిర్వహించిన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమిరినేని వెంకటేశ్వర్లు, పేరసాని సుదర్శన్, జర్పల రామారావు, బాగం రంగారావు,పేరసాని సందీప్, పోరండ్ల నర్సింహారావు, పెరుగు మల్లయ్య,ఏపూరి రామారావు, కళ్యాణ్, సిద్దార్ధ, మేకల రామారావు, బిక్షం, జుజ్జురి సీత, చల్లగండ రమాదేవి, అనిత, కొమ్మినేని భద్రయ్య,ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్,పూర్ణచారి,రమేష్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### 1000 మంది భక్తులకు మహా అన్నదానం



**కామేపల్లి, మే 14 ప్రభాతవార్త :**
కామేపల్లి మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.కామేపల్లి ప్రాంతంలో



సుమారు 7 దశాబ్దాల క్రితం రామనామ సంకీర్తనను విస్తృతంగా ప్రచారం నిర్వహించిన కీర్తిశేషులు బండి రామదాసు కుమారుడు స్వర్గీయ రఘుపతి కుటుంబ సభ్యులు వెంకటరమణ ప్రసాద్ నేతృత్వంలో హనుమాన్ జయంతి వేడుకలను కామేపల్లి ఇందిరాగాంధీ సెంటర్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్‌కు విశేష పూజలు,పంచామృత



అభిషేకాలు, 40సార్లు హనుమాన్ చాలీసా మండల పారాయణం నిర్వహించారు.అనంతరం సుమారు 1000మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.అదే విధంగా తొలుత స్థానిక శివాలయంలో అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో హనుమాన్ పూజలు నిర్వహించారు. గోపాలపురంలో హనుమంతుని దేవాలయంలోనూ సంకీర్తన పారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ, నాగుబండి హన్మంతరావు, పెరుగు సైదులు, ఆంగోత్ రమేష్, బండి శ్రీనివాస్, భాగ్యమ్మ, మహంకాళి రామనర్సయ్య, అచ్చారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.దీంతో గ్రామంలో అధ్యాత్మిక వాతావరణం నెలకొంది.







## ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, మే 14 ప్రభాతవార్త:**
హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాల్లో స్వామివారికి



విశేష పూజలు, అభిషేకాలు జరిపి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నందమూరినగర్ కాలనీలో దేవాలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపారు. స్థానిక దాసాంజనేయ స్వామి దేవాలయం నుండి హనుమాన్ సేన భక్తబృందం ఆధ్వర్యంలో శోభాయాత్ర కార్యక్రమం



వైభవోపేతంగా నిర్వహించారు.

## పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి




**కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:**
ప్రభుత్వం పోడుభూములకు పట్టాలు ఇచ్చి సాగుదారులను ఆదుకోవాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.ఆదివారం కామేపల్లిలో జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా మహాసభలు ఈ నెల చివరిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఉన్న ఏజన్సీ మండలాల్లో ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని,రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందజేయాలని అన్నారు.ఏజన్సీ సర్టిఫికెట్లు ఆదివాసీ విద్యార్థులకు ఇవ్వకపోవడం బాధకరం అన్నారు.రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు ప్రతి ఆదివాసీకి అందే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు వై.రాఘవులు, సంఘం జిల్లా నాయకులు పోలేబని పెంటయ్య, కిన్నెర రామచంద్రయ్య, ఆర్ఎం నర్సయ్య, సర్ప వీరస్వామి, బుర్ర వెంకటేవ్వర్లు, డి.నాగేంద్రబాబు, మీసం ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, మే 14, ప్రభాతవార్త**
మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మర్రిగూడెం, అబ్బుగూడెం, పెంట్లం, రాజాపురం, యర్రగుంట దేవాలయాలలోప్రత్యేక పూజలు, అభిషేకాలు, చాలీసా పారాయణం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరంతీర్థప్రసాద వినియోగం చేశారు.సాయంత్రం గ్రామ పురవీధులలో నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది.

## విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, మే 14 ప్రభాతవార్త:**
ఇటీవల విడుదల కాబడిన 10వ తరగతి పరీక్షా పలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం సత్కరించారు. మండలంలోని మల్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న భూక్యా ప్రవీణ్ టెన్త్ ఫలితాల్లో 9.5జిపిఎ మార్కులు సాధించాడు. ఈ క్రమంలో ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, అంకత ఉమామహేశ్వరరావు, తిరువీధుల జేమ్స్, రావూరి వీరయ్య, కుర్సం రామారావు, వెంకటేశ్వరావు, భాస్కరాచారి, నరేష్, భూక్యా వెంకన్న, అంకత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మెచ్చా ప్రారంభాలు

**అశ్వారావుపేట రూరల్, మే 14 ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి పనులు ప్రారంభించడానికి సోమవారం నుండి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండలంలో పర్యటించనున్నట్లు ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నేడు అభివృద్ధి పనులు జరుగుతున్న నేపధ్యంలో ఇటీవల మండలంలో సిసి రోడ్లు పనులు జరిగాయని అన్నారు. వాటిని ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి సీఎం కప్ టోర్నమెంట్ పోటీలు

**కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:**
కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుండి 17వ,తేదీ వరకు మండల స్థాయిలో



సీఎం కప్ టోర్నమెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి,ఎంపివో జీవిఎస్ ఆదివారం తెలిపారు.3రోజుల పాటు కబడ్డీ,వాలీబాల్,ఖోఖో,అథ్లెటిక్స్ (100, 400మీటర్ల పరుగుపందెం) (పురుషులు,స్త్రీలకు) పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమం ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు టీమ్ వివరాలు ఆధార్ కార్డు జిరాక్స్‌లతో సోమవారం ఉదయం 8గంటలలోపు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీ, పీఈటీలకు ఇవ్వాలన్నారు.




## దమ్మపేటలో హనుమాన్ జయంతి శోభాయాత్ర



**దమ్మపేట, మే 14 ప్రభాతవార్త:**
హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రం దమ్మపేటలో హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం వైభవంగా జరిగింది. స్థానిక మర్రిభక్తాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన యాత్రను రంగనాధ స్వామి ఆశ్రమంలో ఉండే స్వామీజి జెండా ఊపి ప్రారంభించగా పట్టణ వీధుల్లో తిరిగి చివరకు దేవాలయం వరకూ ఈ యాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో హిందు సోదరులు, హనుమాన్ భక్తులు మాట్లాడుతూ రాముడు రావణుడితో యుద్ధం చేసి సీతను తీసుకొని అయోధ్యకు వచ్చి శ్రీరామ పట్టాభిషేకం అయిన తరువాత రాముడికి అనిపిస్తుంది నేను హనుమంతుని అమోఘమైన సేవల కారణంగానే సీత తిరిగి వచ్చినది అని ప్రజలు ఆనందంగా ఉన్నారని అన్నారు. తన విజయం హనుమంతుని సహకారం ఎంతగానో తోడ్పడిందని ఈ క్రమంలో రాముడు చైత్ర పౌర్ణమి రోజు హనుమంతునికి ఘనమైన సన్మానం చేసి ఆలింగనం చేసుకుంటారని అన్నారు. నాటి నుండి ఆ రాజ్య ప్రజలు హనుమంతుని ఘనతను దృష్టిలో పెట్టుకొని శ్రీహనుమత్ విజయోత్సవంగాను నేటి వరకూ ఘనంగా వేడుకకు జరుపుకోవడం జరుగుతుందని ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయి ప్రసాద్‌శాస్త్రి, జిసిసి మేనేజర్ నర్సింహారావు, మాద హరికృష్ణ, దొడ్డ వినోద్ కుమార్, చిన్నశెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన తాటి



**దమ్మపేట, మే 14 ప్రభాతవార్త:**
మండలంలో కురిసన అకాల వర్షానికి నష్టపోయిన పంటలను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు. ఈదురు గాలలు దాటికి నేలకొరిగిన అరటి పంటను పరిశీలించిన ఆయన అధికారులతో మాట్లాడి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. ఇప్పటికే ఎకరాకు దాదాపు లక్ష వరకూ పెట్టుబడి పెట్టి ఉన్నారని అన్నారు. రైతులకు జరిగిన నష్టంపై వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్‌లను కలిసి వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కా్రటం స్వామిదొర, వలీపాషా, గడ్డిపాటి సత్యం, అత్తులూరి వెంకటరామారావు, చిట్టిబాబు, పసుమర్తి చిన్నబాబు, చిన్నంశెట్టి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుపల్లిలో ఇంటింటికి టిడిపి

**దమ్మపేట, మే 14 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కా్రటం స్వామిదొర ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగిఇ టిడిపి అధికారంలో ఉండగా చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండి వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, వంశి, పుష్పారావు, వెంటరావు తదితరులు పాల్గొన్నారు.

# అబివృద్ధి పనుల కోసమే గ్రామం దత్తత

-ఆలయ ప్రహరీ గోడకు రూ. లక్ష విరాళం

-మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం





కారేపల్లి, ప్రభాతవార్త, మే 14

ఏజెన్సీ ప్రాంతంలో గల కొత్తూరు తండా గ్రామ అభివృద్ధి పనుల కోసమే గ్రామాన్ని దత్తతగా తీసుకుంటున్నామని బిజెవైఎం జిల్లా ప్రదాన కార్యదర్శి వైరా నియోజకవర్గ నాయకులు కాట్రావత్ మోహన్‌నాయక్ అన్నారు. సింగరేణి మండలం కొత్తూరు తండాలోగల రామాలయం చుట్టూ ప్రహరీగోడ నిరా ్మణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేసారు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ నాయకత్వంలో బిజెవైఎం కార్యకర్తలు కారేపల్లి క్రాస్ రోడ్ నుండి కొత్తూరు తండా వరకు బారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర ్వహించారు. గ్రామస్తులు బిజెపి నేతలకు మంగళహారతులతో స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఐకమత్యంగా ఉండి తమ గ్రామానికి కావాల్సి న మౌలిక సదుపాయాలు గురించి వివరించటంతో తన వంతు బాద్యతగా గ్రామాన్ని దత్తత తీసుకుని సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. రామాలయానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటుచేయాలని కోరడంతో రూ. లక్ష విరాళంగా ఆలయ కమిటికి అందజేసినట్లు చెప్పారు. తనకు వైరా నియోజకవర్గంలో బిజెపి పార్టీ అవకాశం ఇచ్చినా లేకపోయినా ఈ గ్రామ అభివృద్ధికి మాత్రం తన సహకారం ఎల్లపుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు ఉపేంద్ర, అధ్యక్షులు తురక అనిల్, దారావత్ హీరాలాల్, ఈసాల రాంబాబు, గడ్డం అనిల్, ఈసం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి మచ్చు తునక

కారేపల్లి, ప్రభాతవార్త, మే 14

విద్యుత్ శాఖ అధికారుల పనితీరు సక్రమంగా లేకపోవడంతోపాటు గాలి దుమారం వచ్చిన అనంతరం పొలాల్లో విద్యుత్ సరఫరా చేసే లైన్లు పర్యవేక్షణ లేకపోవడంతో రూ. 3లక్షల విలువ చేసే ఆరు గెదెలు మృతి చెందిన సంఘటన సింగరేణి మండలం మాదారంలో ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మాదారంకు చెందిన గుర్రం నర్స య ్య, మంకిన చినసైదులు, నాగండ్ల భద్రయ్య, నాలి నరసయ్య, గుర్రం హన్మంతరావు, గుర్రం రమణలకు చెందిన గేదెలు మేత కోసం చేలల్లోకి వెళ్లిన క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై ఆదివారం మృతి చెందాయి. గు ర్రం నాగరత్నమ్మకు చెందిన చేలో బావికి విద్యుత్ సరపరా చేసే వైరు నేలకు వేలాడుతున్న క్రమంలో మేతకోసం వెళ్లిన గేదెలు ఒకదానితో



ఒకటి విద్యుత్ వైరుకు తగలటంతో అక్కడికక్కడే మృతి చెందాయి. వేసవి కాలం కావడంతో గేదెల యజమానులు మేత కోసమని బయటకు వదిలిన క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గేదెలు రాలేదని గాలింపు చర్యలు చేస్తుండగా విద్యుత్ వైరుకు తగిలి మృతి చెందిన విషయాన్ని గమనించారు. వాస్తవానికి విద్యుత్‌శాఖ అధికారులు సరైన పర్యవేక్షణ లేకపోవడం వారి నిర్లక్ష్య ఫలితంగానే ఈ ఘటన చోటుచేసుకుందనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఇటీవల కాలంలో మండలంలో జరిగిన పలు సంఘటనలలో 15కు పైగా గేదెలు మృతి చెందిన విషయం విదితమే. బాదితుల పిర్యాదు మేరకు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గెదెలు మృతి చెందిన ప్రాంతంలోనే పశువైద్యాధికారి రజియా ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. దీనికి సంబందించి విద్యుత్ శాఖ సిబ్బంది సంబందిత గేదెల యజమానుల ద్వారా వివరాలు సేకరించి నష్టపరిహారం కోసం విద్యుత్ శాఖకు ప్రతిపాదనలు పంపారు.

# కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు





వైరా, మే14,ప్రభాతవార్త:

వైరాలోని కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అనేక మంది పాల్గొని ఆకుపూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు రామాలయంలో పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాలు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సంపత్ సనత్ బ్రాహ్మణపల్లిలో దేవాలయాల్లో అలుగులో వద్ద దేవాలయాల్లో ఆదిత్యశర్మ ఆకు పూజలు నిర్వహించారు. భక్తులు హనుమాన్ చాలీసాతో దేవాలయం ప్రాంగణం మారుమ్రోగింది. శాంతినగర్ అభయాంజనేయస్వామి వైరా అలుగుల వదనద ఉన్న ఆంజనేయస్వామి బ్రాహ్మణపల్లిలో ఉన్న హనుమాన్ టెంపుల్‌లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా వైరా శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమం భక్తులకు నిర్వహించారు. వైరాలో ప్రత్యేక పూజల్లో శాంతినగర్ అభయాంజనేయస్వామి దేవాలయంలో రంగా సత్యనారాయణ, వాసవి దంపతులు,కోదండ రామాలయంలో వనమా విశ్వేశ్వరరావు, నూకల వాసు, మిట్టపల్లి రమణ, మిట్టపల్లి శివ, మిట్టపల్లి నాగేశ్వరరావు, అలుగుల వదనద ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీనివాసరావు దంపతులు, చింతనిప్పు వెంకటయ్య దంపతులు బండారరుపల్లి రవి దంపతులు హనుమాన్ జయంతి సందర్భంగా ఆకు పూజలు నిర్వహించారు. రామాలయంలో నూకల అన్నపూర్ణ, మాదినేని సునీత, రాయపూడి రజని, రంగా వాసవి, రాయల అన్నపూర్ణ, మిట్టపల్లి మంజుల, రాయల విజయలక్ష్మి, వజినేపల్లి సునీత ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రేవూరులో ఘనంగా హనుమా జయంతి

మేళ్ళచెరువు మే 14 ప్రభాతవార్త

మండలంలోని రేవూరు గ్రామంలోని శ్రీరుక్మిణి సత ్యభామ సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయప్రాంగణంలో వేం

చేసియున్న వీరాంజనేయ, దాసాంజనేయ ఆలయంలో ఆదివారం హనుమా జయంతి ఉత్స వ కార్యక్రమాలు అత్య ంత ఘనంగా జరిగాయి. సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర ్చనలు, వనమాలికలతో అలంకరణ,పంచా మృతాభిషేకములు, హనుమాచాలీసా నిరంతరం పారాయణములు, అన్నప్రసాదవితరణ, గ్రామోత్స వం,వివిధ సా ంస్కృతిక కార్య క్రమాలు ఉత్సా హభరితంగా జరిగాయి.

## సాయి సన్నిధిలో హనుమాన్ జయంతి వేడుకలు

చింతపల్లి,14మే,ప్రభాతవార్త:

చింతపల్లి మండలంలో వెలసి మరో శిరిడిగా పిలువబడుతున్న శ్రీసాయి సన్నిధిలో ఆదివారం అంగరంగవైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో ఆలయంలో హనుమాన్‌చాలిసా పారాయణం చేసి ఫల,పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.జగత్ రక్షకుడైన శ్రీ ఆంజనేయస్వామివారి దీవెనలతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.




## వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేతలు



కారేపల్లి, ప్రభాతవార్త, మే 14

సింగరేణి మండల పరిధిలోని బిక్యాతండా, సం ద్రల గూడెం గ్రామాలలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ నేతలు, కారేపల్లి ఎస్ఐ పి రామారావు పాల్గొ ని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు అజ్మీర వీరన ్న, బానోతు రాందాస్ నాయక్, అప్పాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, సూర్యతండా సర్పంచ్ జర్పుల శాంతి, నాయకులు జర్పల అచ్చు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంత చైర్మన్‌గా అయిలయ్య ప్రమాణ స్వీకారం

కారేపల్లి, ప్రభాతవార్త, మే 14



సింగరేణి సంత దేవాలయ చైర్మన్‌గా అడ్డగోడ అయిలయ్య సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వైరా ఎంఎల్ఏ రాములునాయక్‌తోపాటు బిఆర్ఎస్ నేతలు హాజరు కానున్నారు. సుధీర్గ రాజకీయ అనుభవం కలిగిన అయిలయ్యను ఎంఎల్ఏ సూచన మేరకు సంత చైర్మన్‌గా నియమించారు. టిడిపిలో పనిచేసిన సమయంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార ్యదర్శి , జెఏసి కన్వీనర్‌గా పనిచేసారు. ప్రస్తుతం సొసైటీ డైరక్టర్‌గా కొనసాగుతున్నారు.

## ‘మన పల్లెకు మన ఎంఎల్ఏ‘ను విజయ వంతం చేయండి



కారేపల్లి, ప్రభాతవార్త, మే 14

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించే క్రమంలో సోమవారం నుండి మన పల్లెకు మన ఎంఎల్ఏ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అద్యక్షులు పెదొబోయిన ఉమాశంకర్ అన్నారు ఆదివారం కారేపల్లి పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాత కమలాపురం, కొత్త కమలాపురం దుబ్బతండాలలో వైరా శాసనసబ్ ్యలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటారన్నారు అనంతరం కారేపల్లి వెంకటేశ్వర స్వామి సంత చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నేతలు ఇస్లావత్ బన్సీలాల్, రావూరి శ్రీనివాసరావు, దారావత్ మంగీలాల్, ముత్యా ్యల సత్యనారాయణ,తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన ్న, బత్తుల శ్రీనివాస్, బానోతు కుమార్, అడ్డగోడ అయిలయ్య. వాంకుడోతు నరేష్, బానోతు పద్మావతి, షేక్ గౌస్‌పాషా, రాంకిషోర్ నాయక్, ఎర్రబెల్లి రఘు. గుగులోతు హారు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**తల్లాడ, మే 14 ప్రభాతవార్త**

మండలంలోని అంజనాపురం గ్రామంలో ఆదివారం వేంచేసి ఉన్న భక్తా ఆంజనేయస్వామివారి ఆలయంలో హనుమాన్ జయంతి సందదర్భంగా కమిటీ బాధ్యులు ఆధ్వర్యలంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన కేతినేనని చలమయ్య, వాణి దంపతులు హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించారు. దాదాపు మూడు గంటలపాటు సాగిన ఈ కార్యక్రమం భక్తులను ఎంతోగానో ఆకట్టుకుంది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, పెద్ద ఎత్తున భక్తులు హాజరై అన్న ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు విరివిగా విరాళాలు అందచేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి ప్రభాకర్‌రావు, నల్లగొర్ల కృష్ణయ్య, గురిజాల వెంకటయ్య, రాము, పాముల కృష్ణారావు, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# రామానుజారంలో హనుమాన్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

**తల్లాడ, మే 14 ప్రభాతవార్త**

మండలంలోని రామనుజారం గ్రామంలో ఆదివారం నల్లచెరువు ప్రాంతంలో సర్పంచ్ శీలం కోటారెడ్డి, శివపార్వతి దంపతులు గ్రామస్తు ల ఆధ్వర్యంలో అభయా ఆంజనేయస్వామివారి విగ్రహ నిర్మాణానికి



శంకుస్థాపన చేశారు. కమిటీ బాధ్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమానికి మాజీ సర్పంచ్ జంగం దావీద్,మాజీ ఎంపిటిసి పిల్ల కృష్ణయ్య, బొగ్గుల రామకృష్ణారెడ్డి, కోదూరి సత్యనారాయణ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.,

# వైభవంగా శ్రీసువర్చల ఆంజనేయస్వామి కళ్యాణ ఉత్సవం

**మేళ్ళచెరువు మే 14 ప్రభాతవార్త**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం శ్రీహనుమా జయంతి ఉత్స వాల కార్య క్రమాలలోభాగంగా శ్రీసువర్చల ఆంజనేయస్వామివారి కళ్యాణ ఉత్స వ కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, సమస్త దేవీదేవతల ఆహ్వానం, ఎదుర్కోళ్లఉత్స వం, పట్టువస్త్రాల సమర్పణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మహానివేదన, మంగళహారతులు, భజన కోలాటములు, గుడిసేవలు, హనుమాచాలీసా పారాయణములు, 1,008 తమలపాకులతో విశేషఅర్చనలు, నిరంతర అభిషేకములు, అన్న



ప్రసాదవితరణ, మేళతాళములతో, భజన కోలాటములతో గ్రామోత్స వం, పలు సాంస్కృతిక కార్య క్రమాలు కను వ్నల పండువగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయచైర్మన్ శెట్టి రాజకుమార్, ఆలయ అర్చకులు సుదర్శనం మోహ న కృష్ణమాచార్యులుతో పాటు పలువురు వేదపండితులు, ప్రజాప్రతినిధులు, ఉత్స వ కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రైతు సేవా కేంద్రం నూతన వ్యాపార ప్రారంభోత్సవాలు

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్




**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్‌లోని హంటర్‌రోడ్డు సంతోషిమాత గార్డెన్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని(ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్) ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే వరంగల్ చౌరస్తాలో గత కొన్ని సంవత్స రాలుగా జ్యూవెలరి వ్యాపారంగంలో ప్రత్యేకమైన గుర్తింపు పొందిన గణేష్ జ్యువెల్లరి వారు ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ జ్యూవెలరీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నూతన వ్యా పా రా న్ని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్, అనంతరం కాశిబుగ్గ వివేకనందా కాలనీ రోడ్డు నెంబర్-2లో హనుమాన్ జయంతి సందర్భంగా వేముల నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరై అక్కడే ఉన్న కోతి విగ్రహానికి పూలమాల వేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు నియోజకవర్గంలోని పలు వివాహ మహోత్స వంలో పాల్గొని నూతన వదూవరులను వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, ముష్కమల్ల అరుణసుధాకర్, చింతాకుల అనిల్, ఓని భాస్కర్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, కూడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, క్యాతం రంజిత్, బొప్పారతి నగేష్, బాల మోహన్, ముల్క సురేష్, బాంబుల కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు




**సత్తుపల్లి, మే 14, ప్రభాతవార్త:**

పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ మెట్ట ఆంజనేయస్వామివారి ఆలయంలో హనుమాన్ జయంతి సందదర్భంగా కమిటీ బాధ్యులు మాధురి మధు ఆధ్వర్యలంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ హాజరవగా, కమిటీ సభ్యులు ఆయనకు సాధరపూర్వకంగా స్వాగతం పలకగా, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆలయ కమిటీ బాధ్యుల మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, పెద్ద ఎత్తున భక్తులు హాజరై అన్న ప్రసాదాలను స్వీకరించారు. స్వామివారిని దర్శిచుకొన్న వారిలో ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, జిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, వీరపనేని రాధిక బాబి, బీఆర్ఎస్ పట్టణ అ ధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అ ధ్యక్షులు వల్లభనేని పవన్ తదితరులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరైనారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**సత్తుపల్లి, మే 14, ప్రభాతవార్త:**

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడుపుకోవాలని సత్తుపల్లి ఎస్ఐలు బి. రాము, వెంకటేశ్వర్లు సూచించారు. ఆదివారం లోకల్ ఆటో యూనియన్ ఏఐటియుసియూనియన్ ఓనర్స్ డ్రైవర్‌ల సమావేశం ఏఐటియుసీ సంఘం అధ్యక్షులు దండు ఆదినారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు బి. రాము, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆటోలను భద్రంగా నడుపుకోవాలని, తమపై కుటుంబం ఆధారపడి ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టిఎస్. యాప్ ఉపయోగించుకొని తమ ఆటోలు దొంగతనాలకు గురికాకుండా మరియు యాక్సిడెంట్లు జరిగిన నేపథ్యంలో గుర్తించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్‌ను తయారు చేసిందని తమ ఆటోలకు ఆటో యాప్ స్టిక్కర్లు వేయించుకోవాలని తెలిపారు. అనంతరం ఆటో డ్రైవర్ల క్రమ శిక్షణతో మెలగాలని, ఒకరిద్దరు తప్పులు చేస్తే అందరికీ వర్తిస్తుందని అటువంటి వారు పట్ల మిగతా వారు అప్రమత్తంగా ఉంటూ తప్పులు చేసిన వారిని చట్టానికి అప్పగించాలని అన్నారు. ఈ కార్యమ్రంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్‌కె. యాకూబ్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, సుధాకర్, అనీల్ , శ్రీనివాస్, ఆటో యూనియన్ కార్యదర్శి కోరుకొండ శ్రీనివాస్, రమేష్, కేశవరావు, ఎస్‌కె. జాని, రాంబాబు, వెంకటేశ్వర ప్రసాద్, సత్యం, నాగరాజు పాల్గొన్నారు.

# యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలి

**ఖిలావరంగల్, మే14, ప్రభాతవార్త**

నేటి యువత ఆరోగ్యంపై దృష్టిపెడుతూ నిత్యం వ్యాయామం చేయాలని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆదివారం వరంగల్ చౌరస్తాలో మహ్మద్ మునిరుద్దిన్ ఏర్పాటు చేసిన జిమ్‌సెంటర్‌ను ప్రారంభించాడు. శారీరకంగా దృఢంగా ఉండాలంటే వ్యాయమం తప్పనిసరి అన్నారు. వ్యాయామాన్ని జీవితంలో నిత్యకృత్యంగా అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాషా సాహెబ్, గందె కల్పననవీన్, ముష్కమల్ల అరుణ సుధాకర్ పాల్గొన్నారు.

## సమన్వయంతో సీఎం కప్ నిర్వాహణ విజయవంతం

### వరంగల్ తూర్పులోని కమిటీ సభ్యులతో సమావేశం నగర మేయర్ శ్రీమతి గుండు సుధరాణి



**వరంగల్ ప్రభాతవార్త మే 14:**
సమన్వయంతోనే సిఎం కప్ నిర్వాహన విజయవంతం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. ఖిలావరంగల్, వరంగల్ మండలాల నిర్వాహన కమిటి సభ్యులతో సమావేశం అనంతరం మేయర్ మాట్లాడుతూ సిఎం కప్ నిర్వాహనలో బాగంగా అథ్లెటిక్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో 5క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్న నేపధ్యంలో ఖిలావరంగల్ మండలానికి చెందిన క్రీడాకారులు ప్రభుత్వ జూనియర్ కళాశాల శంభునిపేటలో, వరంగల్ మండలానికి చెందిన క్రీడాకారులు ఓ సిటీ ఇండోర్ స్టేడియంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఇందుకోసం ఆయా డివిజన్ల కార్పొరేటర్లు క్రీడాకారులను నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు జరిగే క్రమంలో బల్దియా నుండి క్రీడాకారులకు కనీస సౌకర్యాలు, స్నాక్స్ కల్పిస్తామని ఈనెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో 22 నుండి 24 వరకు జిల్లాల స్థాయిలో, 28 నుండి 31వరకు రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఆటల విజయవంతం కోసం విద్య వైద్యం ఆరోగ్య పోలీస్ రెవెన్యూ మిన్సిపల్ స్పోర్ట్స్ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిబద్దతతో నిర్వహించాలని అన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపిపి మేకల స్వప్న

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 14:**



మండల కేంద్రంలో కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మేకల స్వప్న అన్నారు. ఆదివారం ధామెర, కేశవాపూర్ గ్రామాల్లో ఎంపిపి మేకల స్వప్న కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ శ్రీపతి రవిందర్ గౌడ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్కులు పండించిన రైతులు నష్టపోకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం మార్క్ ఫెడ్ దావరా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాకు 1962 ధరతో కొనుగోలు చేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శేషగిరి, దాముర ఎంపిటిసి రజిని వెంకన్న, గొర్రె ఆదాం, డైరెక్టర్ రాజి రెడ్డి, ముప్పు మహెందర్, కాగితాల శ్రీను, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కమురుద్దీన్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రవిందర్ రెడ్డి, సాతూర్ వెంకన్న, రాజమౌళి, అశోక్ పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలకు పేరు నమోదు చేసుకోవాలి

**నడికూడ,ప్రభాతవార్త:**
సీఎం కప్ క్రీడా పోటీలు ఈ నెల 16 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు నడికూడ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదురుగా ఉన్న క్రీడా ప్రాంగణంలో మండల స్థాయిలో వాలీబాల్,ఫుట్‌బాల్,అథ్లెటిక్స్ 5 రకాల ఈవెంట్స్‌లతో క్రీడలు నిర్వహించబడునని ఈవెంట్స్‌లో పాల్గొనే ఆసక్తి గల 15 సవత్సరాల నుండి 36 సంవత్సరాల యువతీ యువకులు వారి గ్రామ పంచాయతీలలో పేరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపిడివో రాజే oద్రప్రసాద్ తెలిపారు.లేదా మండల కార్యాలయంలో కూడా పేరు నమోదు చేయించు కోవచ్చుని తెలిపారు.నమోదు చేయించుకున్న లిస్టును సోమవారం మద్యాహ్నం వరకు మండల కార్యలయంలో సమర్పించాల్సున్నారు.

## ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాలి



**నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల హస్పిటల్‌గా మార్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్ డిమాండ్ చేసారు. ఆదివారం మూటాపురం గ్రామం నందు మండల డివైఎఫ్ ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం బొడ్డు మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్ మాట్లాడుతూ చెరువుమాధారం మినీ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఆయన చెప్పారు. ఈ నెల 16వ తేదీన ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్ నందు జరిగే డివైఎఫ్ఐ జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు శభాష్‌రెడ్డి, మండల కార్యదర్శి రాసాల నవీన్, నాయకులు కిషోర్, వెంకటేశ్వర్లు, విక్రమ్, అశోక్ పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్త:**
మహిళా (రెజ్లర్ల) మల్లయోధుల పైన లైంగిక వేధింపులకు పాల్పడిన బిజేపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ పై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు సిపిఎం శ్రేణులు నిరసన ధర్నా నిర్వహించారు. బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, మందడపు మురళీకృష్ణ, పోతనబోయిన పెరుమాళ్ళు, మహిళా సంఘం కార్యదర్శి బెల్లం లక్ష్మీ, నాయకులు సిరికొండ ఉమామహేశ్వరి, కొప్పుల జానకి, కేచిపూడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహనగరంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా పలు హనుమాన్ దేవాలయాలలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో అన్న వితరణ కార్యక్రమాలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్‌కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ మాలాధారణ చేసిన స్వాములకు, ప్రజలకు ఆ హనుమాన్ స్వామి దీవెనలు ఉండాలని స్వామివారు అందరికీ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు కందిమల్ల మహేష్, తాబేటి వెంకన్నగౌడ్, జూలూరి నైనిష్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద నివారణ చర్యలు

**నడికూడ,ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాద నివారణ చర్యలో భాగంగా ఆదివారం పరకాల సీఐ పుల్యాల కిషన్ ఆద్వర్యంలో నడికూడ మండలంలోని కౌకొండ క్రాస్ రోడ్డు, ధర్మారం గ్రామం,వెల్లంపల్లి రోడ్డు పక్కన ఉన్న పొదలను,అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికించి శుభ్రం చేయించడం జరిగింది.సీపి ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సీఐ తెలిపారు.




## ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్త:**
హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని వివిద దేవాలయాలలో భక్తులు ఘనంగా పూజా వేడుకలు నిర్వహించారు. స్దానిక కోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు అభిషేకములు,



పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, భక్తులు అప్పన ధనుంజయరావు, షరాబు పవన్‌కుమార్, బోనగిరి రామశేషయ్య, మందడపు మురళీకృష్ణ, అప్పన కార్తీక్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్దానిక రామాలయంలోను, కొత్తకొత్తూరు దేవాలయం నందు భక్తులు ఘనంగా పూజలు చేసారు. బైరాగిగుట్ట వద్ద గల ఆంజనేయస్వామి దేవాలయం నందు అభిషేకములు, మల్లెపూలు, తమలపాకులతో సహస్రనామార్చనలు, సువర్చలా హనుమత్ కళ్యాణం, పూజలు ఘనంగా నిర్వహించారు. దాదాపు 5వందల మంది భక్తులకు వేల్పుల గోపీనాథ్, పవన్‌కుమార్, కృష్ణప్రసాదు దంపతులు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు, ఆరుట్ల రాకేష్, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

## నెల నెల వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్త:**
నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోనిర్వహించిన నెల నెల వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 79 మంది బిపి, షుగర్ రోగులకు వైద్య పరీక్షలు జరిపి నెలకు సరిపడా మందులు రూ.100లకే అందచేసారు. అలాగే, 34 మందికి ఎముకలు, కీళ్ళ జబ్బులకు, 32 మందికి జనరల్ వైద్య పరీక్షలు, 38 మందికి కంటి పరీక్షలు చేసారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ మేదరమెట్ల అనీల్‌కుమార్, డాక్టర్ కొల్లి అనుదీప్, డాక్టర ధర్మేంద్ర రోగు లకు వైద్య పరీక్షలు అందచేసారు. వసుంధర ఒకేషనల్ కాలేజి ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్దులు రోగులకు వైద్య సేవలు అందచేసారు. ఈ కార్యక్రమంలో నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు,ప్రతినిధులు కేవి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, సిరికొండ ఉమామహేశ్వరి, కొప్పుల జానకి, మంకెనపల్లి నర్సింహారావు, మందడపు మురళీకృష్ణ,

# రామనామంతో మారుమోగిన భద్రాద్రి

**-నేత్రానంద పరంగా రామయ్య కళ్యాణం**

**-అధిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొన్న దంపతులు**

**-వివిధ పూజాకార్యక్రమాల్లో పాల్గొని తరించిన భక్తులు**

**భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడం, అదేవిధంగా మహానుమజ్జయంతిని పురస్కరించుకుని అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై, శ్రీఆంజనేయస్వామి వారి మాలధారులు దీక్ష విరమణ నిమిత్తం భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు అర్చకస్వాములు వేకువ జామున దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిసూ్త ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ

**ఖమ్మం (రూరల్), మే 14, ప్రభాతవార్త :**

ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంలో డీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమావేణుగోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కోతులకు ఆహారం ఏర్పాటు



**పాల్వంచ అర్బన్, మే 14 - ప్రభాతవార్త:**

హనుమాన్ జయంతి సందర్భంగా అడవుల్లో కోతులకు అరటిపండ్లు, శనగలు పంచి పెట్టారు భక్తులు. పాల్వంచకు చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్ర శ్రీనివాసరావు, బోగిని శ్రీను, నిట్ట దేవదానంలు వినూత్నంగా ఆలోచించి కోతులకు ఆహారం అందించి తమ భక్తిని చాటుకున్నారు.

# పినపాక నియోజకవర్గం.. అభివృద్ధికి కేరాఫ్

**-మండలంలో సుమారు కోటి రూపాలయల అంచనా వ్యయంతో 23 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్.రేగా**



**మణుగూరు రూరల్,మే 14 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తోందని. 100 కోట్ల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలంగాణ ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక శాసన సభ్యులు రేగాకాంతా రావు అన్నారు. ఆదివారం మణుగూరు మండల కేంద్రం సమితిసింగారం పంచాయితీలోని పలు గ్రామాలలో బైక్‌పై విస్తృతంగా పర్యటించారు. రాజీవ్‌గాంధీ నగర్, అశోక్‌నగర్, పూజారినగర్,ఎ ాగు మల్లారం, వెంకటపతినగర్, గ్రామాలలో సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ప్రజాప్రతి నిధులు,పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసిఆర్ పాటుపడుతున్నారని..పల్లెలో కోట్లాది రూపాయలు కేటాయంచి మౌళిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తునా న్రరన్నారు. ప్రతి గ్రామాల్లో నిధులు కేటాయించి సిసిస రోడ్ల,మురుగు కాలువల నిర్మాణంతో పాటు మంచినీటి సౌకర్యం, కులసంఘాల భవనాలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతి ఇంట్లో సిఎం కేసిఆర్ సంక్షేమ పథకాలు, లబ్ధిదారులు న్నారన్నారు. అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలం దరూ అ్డగా నిలవాలని కోరారు. ఈ అభివృద్ధి కార్యక్రమం లో ఎంపిపి కారం. విజయకుమారి, జడ్పిటిసి పొశం నర్సింహరావు, అడప అప్పా రావు, సొసై టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ముత్యం బాబు, జావిద్‌పాష, వట్టం రాంబాబు, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోసింది దైవం ఐతే.. ప్రాణం మోసింది అమ్మ...

**అమ్మకు అన్ని తానై అమ్మ**

**రుణాన్ని తీర్చుకుంటున్న ఓ దీన గాథ**

**చంద్రుగొండ, మే 14 - ప్రభాతవార్త:**

సృష్టిలో ప్రాణం పోసేది దేవుడైతే ఆ ప్రాణాన్ని మోసింది అమ్మ. అలాంటి అమ్మ రుణం తీర్చుకోవాలంటే అదృష్టం కూడా ఉండాలి ఒక వేళ ఉన్న ఆ రుణాన్ని ప్రస్తుత సమాజంలో మనుషులు వాటాల వారీగా పంచుకుంటున్న ఈ రోజుల్లో సరిగా ఓ మతి స్థితిమితం లేని ఓ కొడుకు తన తల్లికి అన్ని తానై సేవలు చేస్తూ తన ప్రాణాన్ని మోసిన తన తల్లి రుణాన్ని మాతృదినోత్సవం జరుపుకొన్న మతిస్థిమితం లేని నరసింహారావుపై ప్రత్యేక కథనం... వివరాల్లోకి వెళితే... చంద్రుగొండ మండలం వెంకట్యాతండా గ్రామ పంచాయతీ వంకనంబర్ గ్రామానికి చెందిన బొర్ర భద్రమ్మ, వెంకటేశ్వర్లుకు ఐదుగురు సంతానం అందులో ముగ్గురు అమ్మాయిలు ఇదనదరు అబ్బాయిలు అందరిలో పెద్దవాడైన నరసింహారావు పుట్టుకతోనే వింత ఆకారంతో పెరిగిన కొద్ది మతిస్థిమితం సరిగా లేకుండా ఉండటంతో ఆ తరువాత మిగిలిన నలుగురికి వారికున్న దంతా అమ్మి ఓ ఇంటి వారిని చేసిన భద్రమ్మ తన కొడుకు నరసింహారావుకు అన్ని తానై ఇప్పటి వరకు 40 సంవత్సరాలకు పైగా సేవలు చేస్తూ నరసింహారావు వస్తున్న పెన్షన్ తోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్న క్రమంలో గత మూడు నెలల క్రితం భద్రమ్మకు హటాత్తుగా పక్షవాతం రావడంతో తల్లి కొడుకుని చూసి ఏడ్చి తల్లినే నమ్ముకొని ఉన్న నరసింహారావుకు మంచానికే పరిమితమైన తన తల్లిని బితనతర చూపులు చూసిన నరసింహారావును చూసిన గ్రామస్తులు కంటతడి పెట్టుకుంటున్నారు. ఇరువూరు చెరో మంచానికే పరిమితం కావడంతో ఇద్దరిని ఓ పాకలో ఉంచిన భద్రమ్మ భరనత వెంకటేశ్వర్లు తను ఆరోగ్యం కూడా సరిగా లేకపోవడంతో కొడుకు పెన్షన్‌తోను గ్రామాల్లో ఎవరైనా సహకరిస్తే కాలం వెళ్లదీస్తున్నట్లు తెలుపుతూ నేను లేని సమయంలో తన తల్లిని నరసింహారావు చూసుకుంటున్నాడు అంటూ



కన్నీటి పర్యంతమైనారు. పూర్తిగా మంచానికే పరిమితమైన తన తల్లికి అన్ని తానై సేవలు చేస్తూ తనకు జన్మనిచ్చిన తల్లి రుణాన్ని తీర్చుకుంటున్న నరసింహారావు సైతం మాతృదినోత్సవం సందర్భంగా తన తల్లికి తన కోసం తెచ్చిన ఆహారాన్ని తల్లికి తినిపించడంతో ఆ తల్లి మనసులో బాధని దిగమింగుతూనే తన కొడుకు కోసం ముఖంలో ఆనందాన్ని కనపరుసూ్త తన కొడుకుని మనసారా దీవిసూనత తన అమ్మతనాన్ని చాటుకున్న భద్రమ్మ ముఖంలో ఆనందాన్ని ఇలాగనే చూడాలంటే ప్రభుత్వంతో పాటు మనస్సు మహరాజులు ఎవరైనా తనకు తన కొడుకు మ ప్రాణాలు ఉన్నంత వరకైనా ఆదుకోవాలని మాతృదినోత్సవం రోజున ఆ మాతృమూర్తి వేడుకుంది. భద్రమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని మనమంతా కోరుకుందా...

# దాసాంజనేయస్వామి వారి ఆలయంలో లక్ష తమలపాకులతో సహస్ర నామార్చన



**-భారీగా తరలివచ్చిన భక్తజనం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్వామి వారికి లక్ష తమలపాకులతో సహస్ర నామార్చన పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ వేదపండితులు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, సింధూర లేఖన, రజిత పుష్పార్చన, లక్ష తమలపాకుల సహస్ర నామార్చన, అన్నదాన కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం నందు స్థానిక మహిళ భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణం, 11 పర్యాయాల పారాయణంను ఆలపించారు. శ్రీరామరక్ష స్తోత్రం భక్తులను అలరించాయి. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఆలయ ప్రాంగణం జై శ్రీరాం జైజై శ్రీరాం అంటూ జై హనుమాన్ అంటూ మారుమ్రోగింది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శిరపు వీరరాఘవరెడ్డి, గుడ్ల తాతారావు, టీటీడీహెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి, కాగితాల సత్యనారాయణరెడ్డి, గుడ్ల సుధాకర్‌రెడ్డి, దల్లి హరిబాబు, పంపన శివరావు, గుడ్ల శ్రీనివాసరెడ్డి, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.